CHAITHANYA RATHAM FRIDAY 31 MARCH 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పోలీసులు అక్రమంగా నిర్బంధించిన గన్నవరం యువకుడు అంజన్‌ను వెంటనే విడుదల చేయాలి. సీఎంపై పోస్ట్ పెట్టాడని అంజన్‌ను తీసుకెళ్లిన పోలీసులు ఇప్పటికీ ఆచూకీ చెప్పకపోవడం నిబంధనల ఉల్లంఘనే. డిజిపి తప్పుడు అధికారులపై చర్యలు తీసుకోవాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ప్రభంజనం లా సాగుతున్న యువగళం

## 700 కిలోమీటర్లు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మరో మజిలీ పూర్తి చేసుకుంది. ప్రతి వంద కిలోమీటర్ల కు ఒక శాశ్వత ప్రాయోజిత పథకాన్ని ప్రకటిస్తున్న లోకేష్ 700 కిలోమీటర్ల మైలు రాయి పూర్తి చేసుకున్న సందర్భంగా త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎత్తిపోతల పథకాన్ని ప్రకటించారు. పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు వద్ద 700




## 7 శిలాఫలకాలు

కిలోమీటర్ల మజిలీ పూర్తయింది. యువగళం జన ప్రభంజనం లా సాగుతున్నది. 700 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గోరంట్ల మండలం, మడకశిర ప్రాంతాల తాగు, సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి పునాది వేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా కాలువ నుంచి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.




9లో

ప్రభుత్వ విప్ కాపు ఇసుక అక్రమ దందా

నేడు టిడిపి ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం III

## పూర్వవైభవం దిశగా టిడిపి

ప్రపంచ వ్యాప్తంగా జాగృతమైన టిడిపి శ్రేణులు

ఎపిలో అధికార పీఠానికి అడుగు దూరంలో..

తెలంగాణ లోనూ అదే జోరు

తెలంగాణలో టిడిపి కార్యక్రమాలకు అద్భుత స్పందన



తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నాలుగు దశాబ్దాలు అయినా ఇప్పటికీ నిత్య యవ్వనంగానే వున్నది. అందుకు ఏడుపదుల పైబడిన వయస్సులోనూ నవయువకుడిలా పార్టీని పరుగులు పెట్టిస్తున్న అధినేత చంద్రబాబు నాయుడు ఒక కారణమైతే, ప్రజాక్షేత్రంలో సరికొత్త రాజకీయానికి నాందిపలికి తెలుగుజాతి IIIలో

## రాష్ట్రంలో మహమ్మారిలా నిరుద్యోగం, గంజాయి

- నారా లోకేష్ వెల్లడి



- టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి సమస్యకూ పరిష్కారం
- పాదయాత్రలో ప్రజలు మమేకం అవుతున్నారు
- టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలు గుర్తిస్తున్నారు.
- రాష్ట్ర పునర్నిర్మాణమే టిడిపి లక్ష్యం
- యువగళం 700కి.మీ పూర్తయిన సందర్భంగా మీడియాతో మనసులో మాట పంచుకున్న లోకేష్




బాబూ జగన్ దొరా!
నువ్వు వైజాగ్ వొచ్చెళ్లినపుడల్లా
చెట్లు హాంఫట్ అయిపోతున్నాయి.
ఇంక ఇటు రాకు నాయనా!

రాష్ట్రంలో నిరుద్యోగం, గంజాయి సమస్యలు మహమ్మారిలా మారాయి. వీటి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ సీరియస్ గా ఆలోచించాలి. టిడిపి అధికారంలోకి రాగానే ఈ రెండింటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తిగా నిర్మూలిస్తాం. అదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే అభివృద్ధి సాధించాల్సిన అవసరముంది. సంక్షేమం, అభివృద్ధికి టిడిపి సమప్రాధాన్యం ఇస్తుంది. అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అభివృద్ధి అనేది టిడిపి కి బలం. ఆ అభివృద్ధి గురించి II,IIIలో

## 'పొరుగు' న చదివే విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్

- పరిశీలనకు నారా లోకేష్ హామీ



- వక్కలిగలకు దామాషా ప్రకారం నిధుల కేటాయింపు
- ఓబీసీలలో చేర్చటంపై అందరితో చర్చించి నిర్ణయం
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా బిసి రక్షణకు ప్రత్యేక చట్టం
- కుంచుటిగవక్కలిగ సామాజిక వర్గీయులతో లోకేష్ ముఖాముఖి

టిడిపి అధికారంలో వున్నప్పుడు తెలంగాణలో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చాం. అదేవిధంగా కర్ణాటక, తమిళనాడు లలో చదివే విద్యార్థులకు సైతం ఫీజు రీ-యంబర్స్‌మెంట్ ఇచ్చే విషయం పై అందరితో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం పెనుకొండ నియోజకవర్గం గట్టూరు హై వే వద్ద కుంచిటిగవక్కలిగ IIIలో

# పెనుకొండ నియోజకవర్గంలో 4రోజుల పాటు హెూరెత్తించిన యువగళం

**గుట్టూరు వద్ద 700 కి.మీ.లకు చేరిక, ఎత్తిపోతల పథకానికి శిలాఫలకం**
**కియా ఫ్యాక్టరీ వద్ద సెల్ఫీతో యువనేత ఆనందం... ఉద్యోగులతో ముచ్చట**
**రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం...ఘన స్వాగతం**





పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగురోజులపాటు హెూరెత్తించిన యువగళం పాదయాత్ర గురువారం గుట్టూరు వద్ద 700 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పాదయాత్ర 700 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా యువనేత గుట్టూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గోరంట్ల, మడకశిర ప్రాంతాల తాగు,సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ఇక్కడ హంద్రీనీవా కాలువ



నుంచి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. 55వరోజు పాదయాత్ర పెనుకొండ నియోజకవర్గం హరిపురం నుంచి ప్రారంభమైన పాదయాత్ర రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగింది. టిడిపి హయాంలో రాష్ట్రానికి వచ్చిన మణిహారం కియా ఫ్యాక్టరీ కొలువై ఉన్న మునిమడుగు వద్ద యువనేత లోకేష్ సెల్ఫీ దిగి ఆనందంతో ఉప్పొంగి పోయారు. కియా ఫ్యాక్టరీ వద్ద ఉద్యోగులు, సిబ్బందితో కొద్దిసేపు



ముచ్చటించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం అమ్మవపల్లి యువనేతకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా యువనేతకు మహిళలు హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. గుట్టూరు హైవే సమీపంలో భోజన విరామస్థలంలో కుంచిటిగ వక్కలిగలతో సామాజికవర్గీయులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. సాయంత్రం సికె పల్లి పంచాయితీ కోన క్రాస్ వద్ద పాదయాత్ర రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు యువనేతకు ఘనస్వాగతం పలికారు. యువనేతపై పూలవర్షం కురిపించి బాణాసంచా మోతలు, డప్పుశబ్దాలతో హెూరెత్తించారు. కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ పాదయాత్ర కోన క్రాస్ వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది.

**యువనేత పాదయాత్రలో వ్యక్తమైన అభిప్రాయాలు:**
**కియా వల్ల మా కుటుంబం ఆనందంగా ఉంది**
**- ప్రదీప్, విశాఖ**

నా పేరు పవన్. మాది విశాఖపట్నం. నేను మెకానికల్ ఇంజినీరింగ్ చదివి నిరుద్యోగిగా ఉన్నాను. ఆ సమయంలో కియా పరిశ్రమ మన రాష్ట్రానికి వచ్చింది.



నేను ఉద్యోగం కోసం వెళ్లి సెలెక్ట్ అయ్యాను. మంచి జీతం వస్తోంది. మా కుటుంబాన్ని ఆనందంగా చూసుకుంటున్నాను. ఇటువంటి పరిశ్రమలు మరెన్నో రావాలని కోరుకుంటున్నాను. కియాను తెచ్చిన చంద్రబాబు, టీడీపీకి మా కుటుంబం రుణపడి ఉంటుంది.

**బంజారాలకు గుర్తింపునివ్వాలి**
**-వెంకట రామానాయక్**



మేము బంజారా జాతికి చెందిన వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా మేం 30లక్షల మంది జనాభా ఉన్నాం. వైసీపీ ప్రభుత్వం లో మాకు ఎటువంటి గుర్తింపు లేదు. టీడీపీ అధికారంలో ఉండగా మా దైవం సేవాలాల్ మహరాజ్, జగదాంబ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం నిధులిచ్చేది. వైసీపీ పాలనలో మా ముఖం చేసేవాళ్లే లేరు. బంజారాలకు చట్టసభల్లో ప్రాధాన్యతనిస్తామని చెప్పి, 2019లో మాతో ఓట్లు వేయించుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మాకు గుర్తింపునివ్వాలి. చట్టసభల్లో మాకు ప్రాధాన్యతనివ్వాలి.

**యువనేతను కలిసిన విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం ప్రతినిధులు**

పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు వద్ద విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధులు యువనేత లోకేష్



ను కలిసి సమస్యలను విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా 4,500 మంది విద్యుత్ రీడర్లుగా గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్నాం. పీస్ రేట్ పద్ధతిలో వేతనాలు చెల్లించడం వల్ల నెలకు రూ.10వేల నుంచి 12వేలకు మించి రావడం లేదు. పీస్ రేట్ విధానాన్ని రద్దుచేసి ఫిక్స్ డ్ వేతనం అమలుచేస్తామని ప్రజాసంకల్ప యాత్ర సమయంలో జగన్ మాట ఇచ్చారు. పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా మా జీతాలు పెంచకపోగా, గతంకంటే తగ్గించారు. బిల్లింగ్ పనిదినాలు తగ్గిస్తూ 14రోజుల్లో చేయాల్సిన పనిని 7రోజుల్లో పూర్తి చేయాలంటూ మాపై వత్తిడి తెస్తున్నారు. పనిదినాలు తగ్గించడంతో మా వేతనాలు మరింత తగ్గిపోయి కుటుంబ పోషణ భారంగా మారింది. ఇంత తక్కువ సమయంలో ఎలా పూర్తిచేయలని అడిగితే చేయలేకపోతే మానేయాలంటూ బెదిరింపులకు దిగుతున్నారు. నాలుగేళ్లు గడుస్తున్న మా జీతాల విధానం



మార్చకపోగా, ఇచ్చే అరకొర జీతాలు సకాలంలో చెల్లించడం లేదు. మా కష్టాల గురించి అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించుకోగా, పరిష్కరించకపోగా పోలీసులతో అన్యాయంగా అరెస్టు చేయిస్తున్నారు. ప్రభుత్వ చర్యల కారణంగా మేము కుటుంబాన్ని పోషించుకోలేక తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నాం. మా సమస్యలను చట్టసభల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషిచేయండి.



**యువనేత లోకేష్ స్పందిస్తూ...**

మాటతప్పి మడమతిప్పడం అలవాటుగా మార్చుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందరి మాదిరిగానే మీటర్ రీడింగ్ కార్మికులను కూడా మోసగించాడు. రాష్ట్రంలో ఎక్సయిజ్, గనులశాఖ వంటి ప్రధాన విభాగాలను తమ గుప్పెట్లోకి తెచ్చుకున్న జగన్... విద్యుత్ రీడర్లను కూడా తరమేసి తమవారిని నియమించుకునే కుట్ర పన్నుతున్నారు. విద్యుత్ రీడర్ల సమస్య పరిష్కరించకపోగా, వారిని ఇబ్బందులు పెట్టి వేధించడం దారుణం. విద్యుత్ రీడర్లు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ, శాసనమండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తాం. ఈ ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే టిడిపి ప్రభుత్వంలో విద్యుత్ రీడర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

చైతన్యరథం

# రాష్ట్రంలో మహమ్మారిలా నిరుద్యోగం, గంజాయి



(మొదటిపేజి తరువాయి)

చెప్పుకోలేక పోవటం మా బలహీనతగా గుర్తించాం అని లోకేష్ చెప్పారు. యువగళం పాదయాత్ర 700 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తన మనసులో మాట, అభిప్రాయాలు, లక్ష్యాలను లోకేష్ మీడియా తో పంచుకున్నారు. మీడియా అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానాలు ఇచ్చారు.

**ప్రశ్న:** పాదయాత్రకు ముందు లోకేష్ కి, పాదయాత్ర చేస్తున్న లోకేష్ కి తేడా ఏంటి?

**లోకేష్:** టీడీపీ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు ఎలా అమలయ్యాయి. ప్రజలు వాటి పట్ల ఆనందంగా ఉన్నారా, లేరా? అనేది ప్రస్తుతం నేను గమనిస్తున్నారు. ఉదా: మేము రజకులకు వాషింగ్ మెషీన్లు ఇచ్చాం. కానీ వాళ్లు కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చి ఇబ్బంది పడుతున్నారనే విషయం మాకు గతంలో తెలియదు. ప్రస్తుతం వాళ్లు కరెంటు బిల్లు ఎక్కువగా రావడంతో ఇబ్బంది పడుతున్నారని తెలిసింది. దీన్ని బట్టి రజకులకు 500యూనిట్లు వరకు విద్యుత్ బిల్లులో సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించాం. ఇలా ప్రతి పథకంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారాలను తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగిస్తున్నాను.

**ప్రశ్న:** పాదయాత్రలో మహిళలు, వృద్ధులు, యువత, పిల్లలు, రైతులను కలుస్తున్నారు. వారి వద్ద మీరు గమనించిన ప్రధాన సమస్యలేంటి?

**లోకేష్:** రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్య. విచ్చల విడిగా సాగుతున్న గంజాయి సరఫరా రెండో ప్రధాన సమస్య. మహిళలను నిత్యావసరాల ధరలు విపరీతంగా వేధిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం పన్నుల భారం ప్రజలపై మోపడంతో ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రశ్న:** పాదయాత్రలో మీ మనసును కలిచివేసిన ఘటన ఏంటి?

**లోకేష్:** ప్రధానంగా రెండు ఘటనలు నన్ను తీవ్రంగా కలిచివేశాయి. మొదటిది సత్యవేడు నియోజకవర్గం దాటుతూ ఉండగా చివరి 200మీటర్లలో ఓ మహిళ బోండాలు తయారుచేసి అమ్ముతోంది. ఆమె వద్దకు వెళ్లి మన ప్రభుత్వం వచ్చాక ఏం కావాలని కోరుకుంటుందో అడిగాను. ఆమె మాట్లాడుతూ "నేను చిన్న హోటల్ నడుపుతూ నా కొడుకులు ఇద్దర్నీ చదివించాను. వాళ్లకు నేడు ఉద్యోగాలు లేవు. వాళ్లకు మీరు ప్రభుత్వంలోకి వచ్చాక ఉద్యోగాలివ్వించండి" అని కోరింది. రెండవ ఘటన పలమనేరులో మిస్బ ఆత్మహత్య. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలు సాగిస్తున్నారు. వైసీపీ నాయకుడు సుధాకర్ కూతురికి రెండవ ర్యాంకు, మిస్బకు మొదటి ర్యాంకు వస్తోందనే కారణంతో మిస్బకు బలవంతంగా టీసీ ఇచ్చి పంపేయడంతో ఆ చెల్లి ఆత్మహత్య చేసుకుంది. తాను బాగా చదువుకోవాలని, డాక్టర్ కావాలని తన డ్రాయింగ్ పుస్తకంలో రాసుకున్న విషయాన్ని తెలుసుకున్న తర్వాత చాలా బాధపడ్డాను.

**ప్రశ్న:** పాదయాత్ర చేస్తున్నప్పుడు సాధారణంగా కాళ్లనొప్పులు వస్తాయి. కానీ మీ కాళ్లనొప్పులు మర్చిపోయేంత ఆనందాన్ని కలిగించిన ఘటనలు ఏమైనా ఉన్నాయా?

**లోకేష్:** నేను పెనుకొండ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూ ఉండగా ఓ మహిళా ఉద్యోగి నా వద్దకు వచ్చి నన్ను ఆప్యాయంగా పలకరించింది. తాను మాట్లాడుతూ గతంలో నేను ఇంటిని చూసుకునేదాన్ని, కంపెనీలు మా ప్రాంతానికి రావడంతో నేను ఉద్యోగం చేస్తున్నాను. మా పిల్లల్ని, ఇంటిని చాలా చక్కగా చూసుకోగలుగుతున్నానని చెప్పడంతో నా మనసు ఆనందంతో ఉప్పొంగింది. నా కాళ్లనొప్పులు మర్చిపోయాను. మరిన్ని కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలనే బలమైన కోరిక ఏర్పడింది.

**ప్రశ్న:** సెల్ఫీ విత్ లోకేష్, సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమాలు చేస్తున్నారు. రెండింటిలో మీకు ఏది అంటే బాగా ఇష్టం?

**లోకేష్:** నాకు ఈ రెండు కార్యక్రమాలంటే అమితమైన ఇష్టం. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతో సామాన్యులను కలుసుకుని, వారి సమస్యలు తెలుసుకునే అవకాశం కలుగుతోంది. సెల్ఫీ ఛాలెంజ్ తో మేం గతంలో ఏం చేశామో, వైసీపీ ప్రభుత్వం కంపెనీలు, ఫ్యాక్టరీలు తేవడంలో ఎంత విఫలమైందో రాష్ట్ర ప్రజలకు చెప్పడానికి బాగా ఉపయోగపడుతోంది. నేను ఇప్పటి వరకు అనేక సెల్ఫీ ఛాలెంజ్ లు ప్రభుత్వానికి విసిరాను. దీనిపై ప్రభుత్వం, ఐటీ, పరిశ్రమలు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించలేదు.

**ప్రశ్న:** రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన సమస్య దీన్ని పరిష్కరించడానికి మీ ప్రణాళిక ఏంటి?

**లోకేష్:** నిరుద్యోగ సమస్యను మూడు రకాలుగా పరిష్కరించాలి. ప్రైవేటు రంగంలో పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించాలి. గతంలో టీడీపీ పాలనలో 40వేల పరిశ్రమలు తెచ్చి వాటిలో 6లక్షల ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ ప్రభుత్వమే ఒప్పుకుంది. భవిష్యత్తులో కూడా పెట్టుబడులు తెచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాటిని తూచా తప్పకుండా చేస్తాం. రెండవది ప్రభుత్వరంగంలోని ఖాళీలన్నీ భర్తీ చేయాలి. వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖాళీలన్నీ జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాం. మూడవది స్వయం ఉపాధి ద్వారా యువతకు జీవనోపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. అంతేగాకుండా వ్యాపార రంగంలో ఆసక్తి ఉన్న యువతకు ప్రభుత్వం అండగా నిలిచి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం.

**ప్రశ్న:** ప్రత్యక్షంగా 25వేల మందికి నేరుగా ఉద్యోగాలు ఇచ్చిన కియా కంపెనీ ప్రస్తుతం మీ ముందు ఉంది. ఈ కంపెనీ కోసం చాలా రాష్ట్రాలు పోటీపడ్డాయి. కానీ ఏపీకే ఎలా తీసుకువచ్చారు? అది ఎలా సాధ్యమైంది?

**లోకేష్:** చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. విజనరీకి మారుపేరు చంద్రబాబు అని గూగుల్ లో వస్తుంది. చంద్రబాబు క్యాబినెట్ కూర్పులో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమర్థులకే ఆయన మంత్ర పదవులు కట్టబెడతారు. ఉమ్మడి అనంతపురం జిల్లాను మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ గా తీర్చిదిద్దాలనేది మా ఉద్దేశం. అలాగే కడపకు ఉక్కు ఫ్యాక్టరీ, కర్నూలుకు సిమెంట్ ఫ్యాక్టరీ, చిత్తూరుకు ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ, ప్రకాశం జిల్లాకు పేపర్ మిల్, గుంటూరు, కృష్ణాకు రాజధాని ఉంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు ఫిషరీస్, ఫార్మా, డిఫెన్స్ డెవలప్ మెంట్, ఉత్తరాంధ్రకు ఐటీ. ఇలా అన్ని జిల్లాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి వికేంద్రీకరణ చేసిన ఘనత చంద్రబాబుది. రాజధాని ఒక్కటే ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనేది మా నినాదం. కియా, టీసీఎల్, ఫాక్స్ కాన్, డిక్సన్, సెల్ కాన్, అదానీ డేటా సెంటర్, డిఫెన్స్ అకాడమీ, అదానీ డేటా సెంటర్ ఏదీ రాజధానిలో లేవు. చంద్రబాబు మరోసారి వెంటనే సీఎం అయి ఉంటే మరో 5లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా కంపెనీలు వచ్చేవి. కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురంజిల్లా తలసరి ఆదాయం రూ.30వేలు పెరిగింది. ఇంకా ఎన్నాళ్లు ఉపాధి, ఉద్యోగాలు కోసం కర్నాటక, తమిళనాడు, తెలంగాణ వైపు మనం చూడాలి? మనం ఎందుకు నంబర్ వన్ కాకూడదు? ఇది చంద్రబాబు నినాదం. అందుకే కియాను ఏపీకి తెచ్చి చూపించారు.

**ప్రశ్న:** టీడీపీ పాలనలో వచ్చిన కియా కంపెనీ వద్ద మీ పాదయాత్ర 700కిలోమీటర్లు పూర్తిచేశారు. ఆ కంపెనీ లోగో చూస్తుంటే మీ అనుభూతి ఏంటి?

**లోకేష్:** కియా కంపెనీ లోగో చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. లోగో చాలా చిన్నగా ఉండొచ్చు, కానీ దాన్ని తీసుకురావడం వెనుక చాలా కష్టం ఉంది. అనంతపురంజిల్లా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. కియా పరిశ్రమను పెట్టాం. అయినా ప్రజలు మమ్మల్ని ఎందుకు తిరస్కరించారు? అని చాలా బాధపడ్డాను. అందుకే నేను సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమాన్ని తీసుకున్నాను. దీని ద్వారా మేం ఏం చేశాం? వైసీపీ ఏం చేసింది? ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుంది. పెనుగొండలో ఇన్ని కంపెనీలు వచ్చాయనే సంగతి నేను చూసేవరకు కూడా నాకూ పెద్దగా అవగాహన లేదు. కానీ వాటిని చూశాక ఇన్ని వందల కంపెనీలు ఇక్కడున్నాయా? అని నేను ఆశ్చర్యపోయాను. టీడీపీ బలం సమర్థవంతంగా పనులు చేయడం. చేసిన పనులను చెప్పకోలేకపోవడం బలహీనతగా గుర్తించాం. అందుకే పాదయాత్ర ద్వారా టీడీపీ రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నాం.

**ప్రశ్న:** ఒక్క రాజధానితో రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదు. మూడు రాజధానులతో సాధ్యం అని అధికారపార్టీ అంటోంది. దానిపై మీ అభిప్రాయం ఏంటి?

**లోకేష్:** మూడు రాజధానులను వైసీపీ ప్రభుత్వం ప్రకటించి ఇప్పటికి మూడేళ్లు అయ్యింది. ఇప్పటికైనా ఈ మూడు రాజధానుల్లో ఒక్క ఇటుక అయినా వాళ్లు పెట్టారా? లేదు. కానీ మూడు రాజధానుల పేరుతో కాలక్షేపం చేస్తున్నారు. రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేదు. కియా పరిశ్రమను జగన్ రెడ్డి తన పాదయాత్రలో చూసి ఫేక్ కంపెనీ అని విమర్శించారు. జగన్ రెడ్డి ఇప్పుడు సమాధానం చెప్పాలి. ఇది ఫేక్ కంపెనీనా? నిజమైన కంపెనీనా? రాష్ట్ర ప్రజలు కూడా జగన్ రెడ్డి చెప్పేవి అబద్ధాలా? నిజాలా? తెలుసుకోవాలి.(మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డితో కలిసి కియా కంపెనీ వద్ద సెల్ఫీ దిగి ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అదేవిధంగా కియా కంపెనీలో తయారైన ఓ కార్ ముందు కూడా లోకేష్ సెల్ఫీ దిగి ఛాలెంజ్ విసిరారు.) కియా కంపెనీని ఫేక్ అంటున్న వైసీపీ వాళ్లు తిక్కలోళ్లు అని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి.

**ప్రశ్న:** అన్ని రంగాల్లో ఏపీ ముందంజలో ఉందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. దానిపై మీ అభిప్రాయం ఏంటి?

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వం రెండు రంగాల్లో ముందంజలో ఉంది. హత్యలు, గంజాయి సరఫరాలో వైసీపీ ప్రభుత్వం నంబర్ వన్ స్థానంలో ఉంది. పెట్టుబడులు, ఉద్యోగాలు కల్పించడంలో మాత్రం చివరిస్థానంలో ఉన్నారు.

**ప్రశ్న:** టీడీపీ ప్రభుత్వం ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోతుంది?

**లోకేష్:** టీడీపీ పొత్తు ప్రజలతోనే ఉంటుంది. ప్రజల సమస్యలను టీడీపీ తెలుసుకుంటోంది. వారి సమస్యలపై పోరాడుతోంది. ఎన్నికలు సమీపించే సమయంలో పొత్తులపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది.

**ప్రశ్న:** ముందస్తు ఎన్నికలు వస్తాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దానికి టీడీపీ సిద్ధంగా ఉందా?

**లోకేష్:** ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ సిద్ధంగా ఉంది. జగన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన తర్వాత మాత్రమే ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడగాలని, ప్రజలు కూడా జగన్ రెడ్డిని నిలదీయాలని కోరుతున్నాం.

**ప్రశ్న:** టీడీపీ పాలనలో రూ.6లక్షల కోట్ల అవినీతి జరిగింది. పింక్ డైమండ్ ను లోకేష్ దోచుకున్నాడు. అనే ఆరోపణలు ఉన్నాయి. ఆ డబ్బంతా ఎక్కడ దాచారు?

**లోకేష్:** దోపిడీ సొమ్ము అంతా జగన్ రెడ్డి ఇంట్లో ఉంటుంది. టీడీపీ పాలనలో అవినీతి జరిగిందని వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారే తప్ప, నిరూపించలేకపోయారు. అంటే మేం అవినీతికి పాల్పడలేదని రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. జగన్ రెడ్డి దోచుకున్న డబ్బుతో బుల్లెట్ ప్రూఫ్ కారుల్లో తిరుగుతున్నారు.

**ప్రశ్న:** వైఎస్ వివేకానందరెడ్డిని చంద్రబాబు, లోకేష్ చంపించారని వైసీపీ నాయకులు నేటికీ ఆరోపిస్తున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి?

**లోకేష్:** ఒక అబద్దాని వెయ్యిసార్లు చెబితే ప్రజలు నమ్ముతారనేది వైసీపీ నమ్ముకున్న సిద్ధాంతం. సొంత బాబాయ్ ని చంపిన జగన్ రెడ్డి మాపై ఆరోపణలు చేస్తున్నాడు. అధికారంలోకి రాకముందు సీబీఐ విచారణ కావాలని కోరి,

III పే

# 'పొరుగు' న చదివే విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్









(మొదటిపేజి తరువాయి)

సామాజిక వర్గీయులు లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారం లోకి రాగానే వక్కలిగలకు దామాషా



ప్రకారం నిధులు కేటాయిస్తామని తెలిపారు. వక్కలిగలను టిడిపి రాజకీయంగా ప్రోత్సహిస్తుంద న్నారు. ఎన్టీఆర్ హయాంలో హెచ్ జి నరసయ్య కు న్యాయశాఖ మంత్రిగా అవకాశం కల్పించినట్లు చెప్పారు. అధికారంలోకి రాగానే మడకశిర లో వక్క మార్కెట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాయలసీమకు తెచ్చిన నీరు వృధా కాకుండా డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సహించేందుకు టిడిపి హయాంలో 90 శాతం సబ్సిడీ తో పరికరాలు అందజేస్తే, జగన్ ఆ పథకం రద్దు చేసాడని విమర్శించారు. హంద్రీ నీవా పనులు టిడిపి హయాంలో 90 శాతం పూర్తి చేస్తే, మిగిలిన పదిశాతం కూడా పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు.

వక్కలిగలను ఓబీసీలో చేర్చటం పై బిసి కమిషన్ నిర్ణయం తీసుకోవాల్సి వున్నదని, ఆ విషయం పై అధినాయకత్వం తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. బిసిలపై అడ్డగోలుగా అక్రమ కేసులు పెడుతున్నారని. వారి రక్షణ కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా ప్రత్యేక చట్టం తీసుకు వస్తామన్నారు. దాని అమలు పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో కమిటీలు వేస్తామని చెప్పారు. స్థానిక సంస్థలలో బిసిల రిజర్వేషన్ లను వైసీపీ ప్రభుత్వం 10 శాతం తగ్గించటం తో దాదాపు 16 వేలమంది పదవులు అవకాశం కోల్పోయారని చెప్పారు. ప్రస్తుతం అప్పులు, నిత్యావసరాల ధరలు, గంజాయి లలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో వున్నదని లోకేష్ వెల్లడించారు.

# పూర్వవైభవం దిశగా టిడిపి

(మొదటిపేజి తరువాయి)

భవిష్యత్ కు భరోసా గా నిలిచిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో కారణం. దేశ రాజకీయ యవనికపై తెలుగుదేశం పార్టీని అజరామరం చేసేందుకు వారిరువురూ నిర్విరామ కృషి జరుపుతున్నారు. ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నే కాదు, ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగుజాతి ఒక్కసారిగా మేల్కొంది. తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తోనే తెలుగుజాతి ఔన్నత్యం పదికాలాల పాటు మనగలుగుతుందన్న భావన ప్రతి ఒక్కరిలోనూ వ్యక్తం అవుతున్నది.

తెలంగాణ లో తెలుగుదేశం కు స్థానమే లేదని హేళన చేసిన పార్టీలు, నాయకులకు పార్టీ శ్రేణులు గట్టిగానే బదులిచ్చాయి. ఖమ్మం లో జరిగిన సభ నుంచి హైదరాబాద్ లో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వరకు హాజరైన ప్రజాసమూహమే అందుకు సరైన సమాధానం. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే అధికారపీఠానికి అడుగు దూరంలో నిలిచిన తెలుగుదేశం తెలంగాణ లోనూ అదే జోరు కనబరుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ లోనూ తెలంగాణతో పాటే ముందస్తు ఎన్నికలు జరగగలవన్న ఊహాగానాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సన్నద్ధంగా వున్నాయి. పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పటికే పార్టీ శ్రేణులకు ఆ దిశగా మార్గనిర్దేశనం చేశారు. అధికార పార్టీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపి శ్రేణులతో పాటు సామాన్య ప్రజానీకం సైతం ఆతృతతో ఎదురుచూస్తున్న వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే బాదుడే బాదుడు కార్యక్రమ నిర్వహణ ద్వారా ప్రజలలో అవగాహన కలిగించారు.

అనంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పురివిప్పింది. తెలంగాణ లోనూ ప్రస్తుతం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం కొనసాగుతున్నది. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లోని టిడిపి శ్రేణులు గడపగడపకూ వివరిస్తున్నాయి.

ఇదే సమయంలో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ రెండు కార్యక్రమాలకు తెలంగాణలో అద్భుత స్పందన లభిస్తోంది. ఈ పరిణామంతో ఇప్పటివరకు అంతగా క్రియాశీలంగా లేని నాయకులు, కార్యకర్తలు సైతం పసుపు పతాక చేబూని ప్రజాక్షేత్రంలోకి అడుగిడారు. టిడిపి శ్రేణుల్లో పట్టుదల, పోరాట పటిమ రెండు రాష్ట్రాలలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# రాష్ట్రంలో మహమ్మారిలా నిరుద్యోగం, గంజాయి

(II తరువాయి)

అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణను విరమించుకున్న వ్యక్తి జగన్ రెడ్డి. నేడు సీబీఐ విచారణలో జగన్ రెడ్డి, భారతీరెడ్డిల సహాయకులు, అధికారులు కూడా హాజరయ్యారు. వివేకానందరెడ్డి హత్యకు సంబంధించిన అంశాలన్నీ జగన్ రెడ్డి చుట్టూనే తిరుగుతున్నాయి. దీన్నిబట్టి రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే వివేకానందరెడ్డిని ఎవరు చంపారో అర్థమైపోయింది. మనం చెప్పాల్సిన అవసరం లేదు.

**ప్రశ్న:** ప్రతి వంద కిలోమీటర్లకు ఒక హామీ ఇస్తున్నారు. వాటిని అమలు చేయడం సాధ్యమేనా?

**లోకేష్:** నేను ఇచ్చే హామీని అమలు చేయడం నూటికి నూరుశాతం సాధ్యం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడం ప్రభుత్వం బాధ్యత. ఆర్థికపరమైన అంశాల గురించి మేం ఆలోచించం. ప్రజల సమస్యల్ని ఏ విధంగా పరిష్కరించాలనేదే మా ఆలోచన. ఇచ్చిన ప్రతి హామీని ఎలా నెరవేర్చాలో మాకు స్పష్టత ఉంది.

**ప్రశ్న:** 55రోజులుగా పాదయాత్ర చేస్తున్నారు. పార్టీలో చేయాల్సిన మార్పులు, చేర్పులను ఏమైనా గమనించారా?

**లోకేష్:** యువగళం పాదయాత్రకు యువత పెద్దఎత్తున వస్తున్నారు. పార్టీలో వాళ్లు అధికంగా భాగస్వామ్యమవుతున్నారు. పార్టీలో యువతను పెద్దఎత్తున ప్రోత్సహించాలనే అంశాన్ని మేం గమనించాం. ఈ అంశాన్ని రానున్న కాలంలో అమలు చేస్తాం.

**ప్రశ్న:** వైసీపీ పాలనలో దళితులపై దాడులు, హత్యలు విపరీతంగా పెరిగాయి. మీరు అధికారంలోకి వచ్చాక దళితులకు మీరు ఏం భరోసా ఇస్తారు?

**లోకేష్:** వైసీపీ పాలనలో దళితుల ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది. విపరీతంగా దళితులపై దాడులు పెరిగిపోయాయి. కఠినతరమైన చట్టాలను సైతం వైసీపీ వాళ్లు తమ చుట్టాలుగా మార్చేసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ దళితుడు సుబ్రహ్మణ్యంను దారుణంగా చంపి డోర్ డెలివరీ చేశారు. అనంతబాబు బెయిల్ పై జైలు నుండి బయటకు వస్తే వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనంతబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక డాక్టర్ సుధాకర్ తో మొదలుకుని తాజాగా పులివెందులలో వెటర్నరీ డాక్టర్ అచ్చన్న వరకు దళితులపై దమనకాండ కొనసాగిస్తూనే ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై చేయి వేయాలంటే భయపడే విధంగా కఠినతరంగా చట్టాలను అమలు చేస్తాం. దళితులకు టీడీపీ అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నాం.

**ప్రశ్న:** లోకేష్ కి పాదయాత్ర చేయడానికి ఏం అర్హత ఉంది? అని అధికారపక్షం ప్రశ్నిస్తోంది. దానికి మీ సమాధానం ఏంటి?

**లోకేష్:** గత నాలుగేళ్లుగా వైసీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల కంటే రెండున్నరేళ్లు నేను మంత్రిగా చేసిన పనులే ఎక్కువ. వందల కొద్దీ కార్యక్రమాలు మేం గతంలో చేశాం. రానున్న కాలంలో కూడా చేస్తాం. మేం చేసిన పనుల్లో చంద్రబాబు బ్రాండ్ స్పష్టంగా కనిపిస్తోంది.

## నేడు టిడిపి ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



శాసనమండలికి ఎన్నికైన నలుగురు ఎమ్మెల్సీలు 31 వ తేదీన ప్రమాణస్వీకారం చేయనున్నారు. శాసనమండలి ఛైర్మన్ మోషన్ రాజు ఛాంబర్‌లో వారంతా 31 వ తేదీ మధ్యాహ్నం గం. 2.22 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన పంచుమర్తి అనూరాధ, పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి ఎన్నికైన డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి శాసనమండలి ఛైర్మన్ ఛాంబర్ లో ప్రమాణస్వీకారం చేస్తారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సాధికారిత పేరుతో మహిళలను ఆర్థికంగా దెబ్బతీసి పేదలు మరింత పేదలుగా చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి. మహిళలు మరో అడుగు ముందుకేసి టిడిపిని రాబోయే ఎన్నికల్లో గెలిపించి నిరూపించాలి.

- పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే



## ఆత్మకూరులో టిడిపి ఆవిర్భావ వేడుకలు : కన్నబాబు



టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళి కన్నబాబు ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలకు టీడీపీ నాయకులు సన్మానం చేశారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ జెండా మోస్తున్న సీనియర్ కార్యకర్తలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలే తెలుగుదేశంపార్టీకి వెన్నముక అన్నారు. కార్యకర్తలు చేసిన త్యాగాలను ఎప్పటికి మరువలేనివని కొనియాడారు. అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపచేశారని తెలిపారు. రాష్ట్రంలో పాలనా సంస్కరణలు తీసుకు వచ్చిన పార్టీ, మహిళలకు ఆస్తిలో సగం వాటా, మాండలిక వ్యవస్థలను కూడా తీసుకు వచ్చి పరిపాలనలో గొప్ప మార్పుల ను తీసుకు వచ్చింది కూడా తెలుగుదేశం పార్టీనే అలాంటి ఘన చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ఈనాడు నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో ఇప్పటి అధికార పార్టీ ఎన్ని అరాచకాలు చేస్తున్నా కార్యకర్తలు ప్రాణాలొడ్డి తెలుగుదేశం పార్టీని నిలబెట్టుకున్న ఘనత కూడా కార్యకర్తలకే దక్కుతుందన్నారు. కానీ నేడు జగన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసంతో ఫారంభమై, రివర్స్ టెండర్లతో పాలనని రివర్స్ లో నడిపిస్తూ ఈనాడు ఒక్క ఇటుక కూడా పెట్టలేని పరిస్థితుల్లో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పార్టీని కాపాడుకుంటూ తిరిగి రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ నాయక త్వంలో పార్టీని కొత్తపుంతలు తొక్కించి తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తెచ్చి నారా చంద్రబాబు నాయుడుని సీఎంని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## విశాఖలో ఏపీ సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ముఖ్య నాయకుల సమావేశం ఏప్రిల్ 1వ తాలీఖున ఉదయం 10 గంటల నుండి విశాఖ నగరంలోని జీవీకే కాలేజ్ సెంటర్ దగ్గర, పబ్లిక్ లైబ్రరీ మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం వై వినోద్ రాజ్ చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల సంతకం లేకుండా అక్రమంగా దొంగలించి దారి మళ్లించిన 14,15 వ ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్ల రూపాయలగురించి, కరెంటు బిల్లుల పైన, గ్రామ సచివాలయ వ్యవస్థ పైన, క్లాప్ మిత్ర జీతాలు మరియు సర్పంచుల యొక్క నిధులు విధులు అధికారాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుంది.

## కవ్వింపు చర్యలకు భగవంతుడిని వాడుకోవడం నీచమైన సంస్కృతి: అచ్చెన్నాయుడు

టెక్కలి లో ఇటీవల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదినం సందర్భంగా టెక్కలిలో స్థానిక టీడీపీ అభిమానులమైన మేము అభినందన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. సదరు ఫ్లెక్సీలపైన నిన్న రాత్రి ప్రత్యర్థి పార్టీ కు చెందిన వారు శ్రీరామ నవమి శుభాకాంక్షలు పేరుతో పోస్టర్స్ ను మా ఫ్లెక్సీలపైన అంటించడం జరిగింది. ఇది కవ్వింపు చర్యగా భావించి మేము సంయమనం పాటించి మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. పట్టణంలో మీ పోలీస్ స్టేషన్ ముందే ఇటువంటి చర్యలు జరగడం దురదృష్టకరం. కవ్వింపు చర్యలకు భగవంతుడైన శ్రీరాముని వాడుకోవడం చాలా నీచమైన సంస్కృతి. ఇటువంటి సంస్కృతి గతంలో లేదని దీనిపై మీరు భాద్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టెక్కలి పోలీస్ వారికీ మరియు అంబేద్కర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు, బగాది శేషగిరి రావు,కోళ్ల లవకుమార్, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మల్లా బాలకృష్ణ, కోళ్ల వసంత్, రేయ్యి ప్రీతీష్ చంద్ర, మెండ దమయంతి, బగాది సునీల్, బసవల



అప్పలస్వామి, దల్లి ప్రసాద్ రెడ్డి, ధవల రామచంద్ర రావు, . ఇప్పిలి జగదీష్, పంగ వసంత్ కుమార్, లైశెట్టి దుర్గారావు, మెట్ట చంద్రరావు, కోరాడ రాంప్రసాద్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో శిక్షణ పొందిన వారికి కుట్టుమిషన్లు పంపిణీ

- శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు అందజేత
- 60 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 8వ బ్యాచ్
- 8 బ్యాచ్ ల ద్వారా ఇప్పటి వరకు 300కు పైగా కుట్టుమిషన్లు అందజేత
- స్త్రీ శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి కోసం ఉచితంగా కుట్టు మిషిన్లు పంపిణీ



మంగళగిరి నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి "స్త్రీ శక్తి" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి తెలిపారు. బుధవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్ లో 8వ బ్యాచ్ నందు శిక్షణ పొందిన 35 మంది మహిళలకు కుట్టుమిషన్లను తెలుగు మహిళ విభాగం అధ్వర్యంలో అందజేశారు. మంగళగిరి టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ కేంద్రంగా నిపుణుల పర్యవేక్షణలో 60 రోజుల పాటు టైలరింగ్ కోర్సు పూర్తి చేసుకున్న 8వ బ్యాచ్ కు వారి స్వయం ఉపాధి కోసం ఉచితంగా కుట్టుమిషన్లు అందించారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు తెలుగు మహిళ విభాగం నాయకులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం శక్తి పై ఆధారపడి జీవించే విధంగా మహిళలకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమంను ప్రారంభించినట్లు తెలిపారు. 8వ బ్యాచ్ కూడా విజయవంతంగా కోర్సు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళలకు అవకాశాలు, సహకారం అందిస్తే ఆకాశమేహద్దుగా దూసుకుపోతారని ఆమె పేర్కొన్నారు. వివిధ కోర్సుల్లో శిక్షణ అందించడం, సంబధించిన పనిముట్లు అందజేయడం ఒక ఎత్తు అయితే వారంతా వారి కాళ్ళపై వాళ్ళు నిలబడేలా సహకారం అందించడం మరో ఎత్తని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నారా లోకేష్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. అదే అధికారంలోకి వస్తే లక్షలాది మంది మహిళలకు శిక్షణ ఇప్పిస్తారని ఆమె స్పష్టం చేశారు. ఈ శిక్షణను నియోజకవర్గ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 8 బ్యాచ్ ల ద్వారా 300 మందికి పైగా కుట్టు మిషన్లు అందించినట్లు ఆమె తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు సొంత పార్టీకి చెందిన దళిత మహిళా శాసన సభ్యురాలు అని కూడా చూడకుండా ఉండవల్లి శ్రీదేవిపై వైసీపీ సోషల్ మీడియాలో అసభ్యంగా అవమానించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రోజురోజుకీ పెరుగుతున్న మహిళలపై, చిన్నారులపై నేరాలు, దౌర్జన్యాలు, అత్యాచారాలు అరికట్టడంలో వైసిపి ప్రభుత్వం విఫలం. జగన్ మహిళా పక్షపాతి అని చెప్పడంలో అవివేకం తప్ప వివేకం లేదు.

- బండారు సత్యానందరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు





తుని మండలం, టి. తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు అధ్యక్షతన నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, తుని టీడీపీ ఇంచార్జి యనమల దివ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





# యర్రా నారాయణస్వామి భౌతిక కాయానికి నివాళులు

తాడేపల్లిగూడెం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు యర్రా నారాయణస్వామి భౌతిక కాయానికి టిడిపి నేతలు కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, నిమ్మల రామానాయుడు, తోట రామలక్ష్మి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వగ్రామం ఉప్పులూరు వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించిన వారిలో తాడేపల్లి గూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్, యెగ్గిన నాగబాబు, పరిమి రవికుమార్, గంధం సతీష్, యిలిసెట్టి సోమరాజు తదితరులు ఉన్నారు.

## ఎన్నారై అంజన్ అక్రమ అరెస్టు : డిజిపికి వర్ల ఫిర్యాదు



పొందూరి అంజన్ అనే ఎన్నారై యువకుడిని పోలీసులు అక్రమ అరెస్టు చేయడంపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య డీజీపీకి మెసేజ్ పంపారు. కృష్ణా జిల్లా గన్నవరంకు చెందిన పొందూరి అంజన్ అనే ఎన్నారై యువకుడిని గన్నవరం పోలీసులు 29వ తేదీ తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి కారణం చూపకుండా అతని కంప్యూటర్, వ్యక్తిగత ల్యాప్‌టాప్ లను బలవంతంగా లాక్కున్నారు. అరెస్ట్ చేసినా తర్వత స్టేషన్ల చుట్టూ త్రిప్పారు. అతని తల్లిదండ్రులు గన్నవరం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా వ్యక్తిగత విచారణ కోసం ఎస్పీ కృష్ణ ముందు హాజరుపరిచారని చెప్పారు. తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదును స్వీకరించడానికి కూడా నిరాకరించారు.తమ కుమారుడికి ప్రాణహాని ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కస్టడీ లో చిత్రహింసలకు గురిచేశారనీ తెలుస్తోంది. మీరు వెంటనే జోక్యం చేసుకుని పొందూరి అంజన్‌ను పోలీసుల కస్టడీ నుండి విడుదల చేయించాలని కోరుతున్నాను.

## మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టలేని ప్రభుత్వం



ప్రకాశం (జిల్లా) సంతనూతలపాడు నియోజక వర్గం, సంతనూతలపాడు మండల కేంద్రం, సంతనూతలపాడు జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళల భద్రతను మరిచి కేవలం సంక్షేమం, సామాజిక న్యాయం,సాధికారిత పేరుతో మహిళలే మహారాణులంటూ ప్రతి ఆలోచన లోనూ మహిళా పక్షపాతమే అని ఊదర గొడుతున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మహిళలపై జరిగే దౌర్జన్యాలు,అత్యాచారాలను అరికట్ట డంలో తీవ్రంగా విఫలమైందని సంతనూతల పాడు మండల టిఎన్టియుసి అధ్యక్షుడు విమర్శించారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విలువరించిన క్రైమ్ ఇన్ ఇండియా వార్షిక నివేదిక ప్రకారం మహిళలపై నేరాలు విషయంలో ఆంధ్రప్రదేశ్ పదో స్థానంలో ఉందని వెల్లడించి ంది.2021 లో మహిళలపై 17, 752 కేసులు నమోదు కాగా 2020లో 1789 కేసులు నమోదయాయని 2020 తో పోలిస్తే 2021 లో 3.8 శాతం మహిళలపై నేరాలు పెరిగాయని ఎన్సిఆర్బి నివేదిక పేర్కొన్నట్లు తెలిపారు. అందులో అత్యాచారాలు 2020 లో 1118 కేసులుకాగా 2021లో 1204 కేసుల్లో 18 ఏళ్ల లోపు మైనర్లు 614 కేసులు ఉండడం గమనార్హం.

## గద్దె కార్యాలయంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని అశోక్ నగర్ లోని తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను సీనియ ర్ ముస్లిం నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం ఆవిష్కరించారు. అనంతరం గద్దె అనురాధ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తరువాతే అన్ని వర్గాల వారికి రాజ కీయంగా ప్రాధాన్యత కల్పించారని, ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనా ర్టీలను చట్టసభల్లో కుర్చోపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింద న్నారు. ఢిల్లీ పురవీధుల్లో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని, ఎన్టీఆర్ కాపాడా రన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారం చేపట్టిన ఏకైక ప్రాంతీయ పార్టీ టిడిపి యేనని తెలిపారు. అటువంటి యుగపురుషుడు ఎన్టీఆర్కు భారతరత్న ఇచ్చి, గౌరవిం చాలని అది రెండు తెలుగురాష్ట్రాల ప్రజల ఆకాంక్ష అని ఆయన తెలిపారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో సీఎం జగన్‌రెడ్డి మోసపూరిత పాలనకు ఇసుక పాలసీయే నిదర్శనం. ఇసుక, లిక్కర్, మైనింగ్ మొత్తం సీఎం జగనే అమ్ముకుంటున్నారు.

– మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేత

# వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం



శ్రీరామనవమి సందర్భంగా ఉయ్యూరు లోని కాపుల కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవంలో 16 వార్డులోని హనుమాన్ నగర్ లో వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని బాబు రాజేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరామచంద్ర ప్రభు తండ్రి మాట జవదాటని తనయుడిగా, అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా, లోక కళ్యాణం కోసం జన్మించి, శ్రీ సీతమ్మ వారిని కళ్యాణమాడి, రావణాసురుడిని సంహరించి సర్వలోక రక్షకుడిగా మన అందరి చేత పూజలు అందుకుంటున్నారని, సీతారాముల యొక్క రామాయణాన్ని ఈ తరం యువత, ప్రజలందరూ తెలుసుకొని సమాజంలో మంచిని పెంపొందించాలని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నగర సాధికార అధ్యక్షులు జంపన వీర శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూనప రెడ్డి వాసు, కూనపరెడ్డి వెంకటేశ్వరరావు, రత్నం బుజ్జి, చలపాటి శ్రీను, జంపాన నరసింహారావు,జగరోత్ లక్ష్మణ, మరియు కాపుల కళ్యాణ మండపం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద రత్తయ్య ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండల కేంద్రములో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గింజు పల్లి శివరాం ప్రసాద్ అధ్వర్యంలో జరిగినది. కార్యక్రమములో రాష్ట్ర తెలుగు రైతు మీడియా కో ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు డక్కు మళ్ళ బాగ్యారావు, చెన్నుబాయిన శ్రీని వాసరావు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం గ్రామము లో అన్ని తెలుగు దేశం దిమ్మెల వద్ద జెండా వందనం చేశారు.

**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో..**



తెలుగుదేశం పార్టీ 41 వసంతాలు పూర్తి చేసుకొని 42 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ, భారీ కేక్ కటింగ్ నిర్వహించి టీమ్ టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు సీనియర్లు, జూనియర్లు, మహిళలను కలిపి సత్కరించి ప్రోత్సాహకాలను అందించారు. సయ్యద్ హుస్సేన్ భాషా, శానం వాణి జస్వంత్, బడుగు గణేష్, గొల్లా మౌనిక, గోలి శ్రీనివాసరావు, కపిలవాయి హరనాథ్‌లను సత్కరించి అభినందించిన టీమ్ టిడిపి విజయవాడ పశ్చిమ నాయకులు.

**తిరువూరు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో..**



తెలుగు దేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి అనంతరం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి, కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, జీడిమళ్ళ సత్యవతి, నాళ్ల సురేంద్ర, తాళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు 53వ డివిజన్‌లో..**



53వ డివిజన్లో 42వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి నజీర్ అహ్మద్ సూచన మేరకు 51 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ భారతి ముఖ్య అతిథిగా 53వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల దయారత్నం, డివిజన్ సెక్రెటరీ మనం మాలాద్రి అధ్యక్షన ఆవిర్భావ వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా 53వ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సీనియర్ ఎన్టీఆర్ అభిమాని పఠాన్ కాజా ఖాన్‌ని డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సన్మానించడం జరిగినది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## 268వ రోజు అన్నా క్యాంటీన్

జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 268 రోజులు గా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ లో అన్న దాన మహా యజ్ఞం కొనసాగుతుంది. జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షలు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 268 వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో 652 మంది భోజనం చేసారు. తుమ్మేపల్లి శ్రీనివాసరావు, కమల కుమార్తె వంకదారు సుచరిత, వారి మనవడు తుమ్మేపల్లి షణ్ముక బాలాజీ పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గట్టిడి ప్రసాద్, పద్మనాభుని కుటుంబరావు, రావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ మంత్రివర్యులు మాకినేని పెద్ద రత్తయ్య ఆదేశాల మేరకు 46వ డివిజన్ కార్పొరేటర్, క్లస్టర్ 2 ఇంచార్జ్ నూకవరపు బాలాజీ ఆదేశాల మేరకు 48వ డివిజన్లోని రెడ్డిపాలెం ఎన్టీఆర్ కాలనీలో జెండా ఆవిష్కరించి పార్టీ సీనియర్ కార్యకర్తలను సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొనడం జరిగినది



41 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామంలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



ఎస్సీ ఎస్టీలపై దాడుల్లో ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసుల్లో ఏపీది మొదటి స్థానం. దేశవ్యాప్తంగా దళిత మహిళలపై 150 దాడులు చోటు చేసుకున్నాయి.

- మాలేపాటి సుబ్బనాయుడు,కావలి నియోజకవర్గ ఇంచార్జ్

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి - నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తా

### మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర నాలుగో రోజుకు చేరింది. మొదటిగా ఉదయాన్నే మూగచింతల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి జెండా ఆవిష్కరించి కేకును కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను దుశ్శాలువాతో సత్కరించి మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అటు మార్కాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు దోర్నాల బస్టాండ్ సెంటర్లో ఉన్న అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం కార్యకర్తలకు పంచారు. నాలుగోరోజు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ఈరోజు చేరెడ్డివారి పల్లి. చినారికట్ల. పెదారికట్లలో పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ కల్లాబోల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ రాష్ట్రంలో లిక్కర్ మాఫీయ. ఇసుక మాఫియాలతో వెలకోట్లు సంపాదిస్తున్నారు అని ఇటు నియోజకవర్గంలో వైసిపి నాయకులు ల్యాండ్ మాఫియాగా తయారై భూకబ్జాలతో వందల కోట్లు గడుస్తున్నారు అని ప్రజలు తెలుగుదేశం పార్టీ కి ఒక్క ఛాన్స్ వచ్చే ఎన్నికల్లో ఇస్తే రెండళ్ళ లో మార్కాపురం నియోజకవర్గంలో పొలాలకు వెలుగొండ ప్రాజెక్టు నీరు పారిస్తానని. మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తానని ప్రజలకు మాట ఇచ్చారు. ఈ పాదయాత్రలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల బెదిరింపులే వెంకటేశ్వర్ల ఆత్మహత్యకు కారణం : మాలేపాటి



బోగోలు మండలం, కొండబిట్ర గుంట గ్రామ వాస్తవ్యులు రావి వెంకటేశ్వర్లు వైసిపి నాయకుల బెదిరింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నారని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కావలి ఏరియా ఆసుపత్రిలోని వారి భౌతికకాయాన్ని సందర్శించి. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కొండ బిట్రగుంట. పాత బిట్రగుంట నుంచి వచ్చిన గ్రామస్తులను ఓదార్చారు. తమ పొలంలోని పచ్చి గడ్డి విషయమై జరిగిన సంఘటనతో వైసిపి నేతల బెదిరింపులతో భయపడి ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. అక్రమ కేసులు బనాయించి. అమాయకులైన ప్రజలను భయభ్రాంతులను చేస్తూ ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వైసిపి ఆగడాలు ఇక సాగవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## హిందుత్వం అనేది ఒక మతం కాదు ఒక జీవన విధానం

### మన్నవ మోహన కృష్ణ



రాజకీయ పార్టీలకు. కులాలకు అతీతంగా శ్రీరామనవమి రోజున జరిగిన శ్రీరామ నవమి శోభా యాత్రలో పాల్గొని రాష్ట్ర ప్రజలు అందరు ఆ సీతారాముని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనీ టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి. ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ ఆకాంక్షించారు.అంగరంగ వైభవంగా గుంటూరు నగరంలో జరిగిన శ్రీరామ నవమి శోభా యాత్ర బైక్ ర్యాలీ జై శ్రీరామ్ నినా దాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా మోహన కృష్ణ మాట్లాడుతూ సీతారాముల జీవితం నిజాయితీ. సన్మార్గానికి నిలువెత్తు నిదర్శనం అని అందరికీ ఆదర్శప్రాయం సీతారాముల వారి జీవనయానాన్ని ఆదర్శంగా తీసుకోని వారి బాటలో నడిచేందుకు కృషి చేయాలనీ అన్నారు. హిందుత్వం అనేది ఒక మతం కాదని ఒక జీవన విధానం అని మోహన కృష్ణ అన్నారు. ఐతే హిందూ ధర్మాన్ని కాపాడి బాధ్యతగా నడవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తిరుపతిలో గంజాయి పట్టుబడిన కనీసం హిందువుల మనోభావాలను పట్టించుకోకపోవటం. దాని మీద స్పందించకపోవటం దారుణం అని మోహన కృష్ణ అన్నారు. అనాటి వానర సైన్య దండయాత్ర సీతారాములను కలిపేందుకైతే.. నేటి "ఈ రాముని సైన్య శ్రీరామనవమి శోభాయాత్ర" సనాతన ధర్మాన్ని శాశ్వతంగా నిలిపేందుకు కదిలిందని ధర్మ ఐక్యతను చాటుతూ వేలాదిగా పాల్గొని శ్రీరాముల వారి శోభా యాత్రను జయప్రదం చేసిన వారందరికీ మన్నవ మోహన కృష్ణ కృతజ్ఞేతలు తెలియచేసారు.

## ప్రజా చైతన్య పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ముత్తుముల అశోక్‌రెడ్డి



ప్రకాశం జిల్లా. మార్కాపురం టిడిపి ఇన్చార్జ్. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు వ్యతిరేకంగా వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ప్రజాచైతన్య పాదయాత్రకు గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి సంఘీభావం తెలిపారు. బచ్చలకూరపాడు నుండి ప్రారంభమైన పాదయాత్రలో పాల్గోని తన మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని ముఖ్యంగా రైతాంగాన్ని వెన్నుపోటు పొడిచారని ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని వెలుగొండ ప్రాజెక్టును తెలుగుదేశం హయాంలో 80% పూర్తి చేస్తే వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్న ఒక్క తట్ట మట్టి, ఒక బస్తా సిమెంట్ కూడా వినియోగించలేదన్నారు. కందుల నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్రకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని రాబోయే ఎన్నికల్లో పశ్చిమ ప్రకాశంలోని తెలుగుదేశం అభ్యర్థులను అత్యధిగా మెజార్టీతో గెలిపించి వెలుగొండ జలాలను. మార్కాపురం జిల్లాను సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంతలపాడులో శ్రీరామనవమి వేడుకలు : మద్దినేని



ప్రకాశం (జిల్లా). సంతనూతలపాడు నియోజకవర్గం. సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ మద్దినేని హరిబాబు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడు పాటించిన నైతికత,సత్యం,ధర్మం అందరూ పాటించాలని,అలానే వినయము,కరుణతో మెలగాలని చెడుపై మంచిని గెలిపించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్. అంకారావు,మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆర్.వి.సురేష్, బాపట్ల పార్లమెంట్ టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి,మండల మహిళా అధ్యక్షురాలు నార్నేమాధవి,నల్లగట్ల సుబ్బారావు, నల్లూరి గోపి,చెరుకూరి బోసు,బొడ్డు శ్రీహరి,అంకం శెట్టి,తన్నీరు సుబ్బారావు తదితరులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావదినోత్సవంను కుప్పం మండల వ్యాప్తంగా కుప్పం మండల పార్టి అధ్యక్షులు మల్లానూరుప్రేమకుమార్, తెదేపా కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మల్లానూరు, కంగుంది, అడవి బూదుగూరు, క్రిష్ణదాసనపల్లి, ఉర్ల ఓబనపల్లి, మిట్టపల్లి, నూలకుంట,జరుగు, మంకళదొడ్డి,కొటాలూరు,మొదలైన పంచాయతి లలో నిర్వహించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత పాదయాత్రలో కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. జగన్ పై ఉన్న వ్యతిరేకతతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేశారు. - మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



టీడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళి కన్నబాబు ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలే తెలుగుదేశంపార్టీకి వెన్నుముక అన్నారు. కార్యకర్తలు చేసిన త్యాగాలను ఎప్పటికి మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లా అధికార ప్రతినిధి చంద్ర వెంకట సుబ్బారాయుడు, ఆత్మకూరు మండలం సీనియర్ నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ షేక్ గౌస్ బాషా, ఆత్మకూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లవోలు జయాకర్, షేక్ ఖాదర్ భాష, మైనారిటీ నాయకులు షేక్ మీరా మొహిద్దిన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మొగల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### జూపాడు బంగ్లా మండలంలో



మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కనకయ్య కొట్టాల గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు కావలసినటువంటి కిట్లను వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్ శ్రీకాంత్ గౌడులు మండల నాయకులు నూర్ అహ్మద్, సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు

### పాములపాడు మండలంలో



మండల కన్వీనర్ హరినాద్ రెడ్డి నిర్వహించిన టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు కావలసినటువంటి కిట్లను వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు మధు కృష్ణ, మండల నాయకులు శంకర్ స్వామి, హరి యాదవ్, ఆదిరెడ్డి, కృష్ణుడు, రామకృష్ణ, కలీం, పైన్ షా తదితర నాయకులు పాల్గొన్నారు

ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

### తిరుపతి నియోజకవర్గంలో



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం ఎన్టీఆర్ స్మరించు కుంటూ తిరుపతి 39 వ డివిజన్ అధ్యక్షులు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను మెడికల్ కాలేజ్ సర్కిల్ నందు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర .అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్ రెడ్డి గారు 39 వార్డు యూనిట్ ఇంచార్జ్ చింతమాకుల జగ్గయ్య కార్యదర్శి భాస్కర్. ఆదిలక్ష్మి, రాధిక నారమల్లి జై ప్రకాష్ కెవి రమణ సూర్యకుమారి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.



ఐతేపల్లి పంచాయతీలో



నారావారి పల్లి పంచాయతీలో



రామ్ రెడ్డి పల్లి పంచాయతీలో



పిచ్చి నాయుడు పల్లి పంచాయతీలో



బుచ్చినాయుడు పల్లి పంచాయతీలో



కడప పార్లమెంట్ బద్వేల్ నియోజకవర్గంలో

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



ధర్మం, ధైర్యం, లోకహితం కోరే మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరామచంద్రమూర్తి. లోకకల్యాణం కోసమే సీతారాములకళ్యాణం. సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత పరిస్థితుల్లో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మళ్లీ ఖచ్చితంగా ముఖ్యమంత్రి కావాలని ప్రజల సైతం అదే కోరుకుంటున్నారని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ తనయుడు కోడెల శివరాం పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులో పర్యటించిన కోడెల శివరాం మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ ఇంటికి విచ్చేసి నాయకులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్ బాబుతో పాటు అడుగులు వేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మా నాన్నగారైన మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ స్వర్గీయ ఎన్టీ రామారావు హయాం నుంచి నేటి వరకు పార్టీకి పనిచేసి ఎంతోమంది నాయకుల మన్ననలతో మంచి ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అదేవిధంగా నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా ఒక సంచలనంగా మారిందన్నారు. వెనకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే చెందుతుందన్నారు. కావున ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని కోడెల శివరాం పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ , యువ నాయకులు చిన్నపోల్ల సంతోష్ , ఆదిశేషప్ప, నాయుడు , అంబులెన్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నా కుమారుడి ఆచూకీ ఎక్కడా?: ఓ తల్లి ఆవేదన



నా కుమారుడి ఆచూకీ ఎక్కడా అంటూ, పోలీసులు తీసుకెళ్లి 24 గంటలు దాటిన ఇంత వరకు అచూకీ తెలియ చెప్పడం లేదంటూ ఓ తల్లి ఆవేదన వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. వివరాలులోకి వెళ్తే కృష్ణ జిల్లా గన్నవరం నియోజకవర్గం గన్నవరం టౌన్‌కి చెందిన పొందూరు అంజాన్‌ను 29వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో స్థానిక ఎస్సై వచ్చి దాదాపు రెండున్నర గంటలసేపు ఇంట్లో చెక్ చేసి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు తీసుకెళ్లారని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి మీద అభ్యంతకరమైన పోస్టు పెట్టడం వల్లనే కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తామని చెప్పి అంజాన్‌ను, వస్తువులను తీసుకెళ్లారని ఆమె తెలిపారు. గన్నవరం పోలీస్ స్టేషన్ అక్కడ నుంచి ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వెళ్లి తరవాత ఏమి చేసారో తెలియటం లేదనే వాపోయారు. నిన్న రాత్రి పంపించి వేస్తాం అని చెప్పి ఇంతవరకు అతని ఆచూకీ చెప్పటం లేదు అని పొందూరు అంజాన్ తల్లి రత్న కుమారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెంటనే తన కుమారుడి ఆచూకీ చెప్పాలి అని లేదా న్యాయస్థానంలో ప్రవేశ పెట్టాలి అని ఆమె కోరుతున్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో టిడిపిలో చేరికలు



కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు మాజీ మంత్రి విజయరామరాజు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామకృష్ణ, మురళీ, నాగరాజు, అప్పలస్వామి, రేగాలు, రామారావు, తాడు, తదితరులను మాజీమంత్రి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చిలమత్తూరులో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని చిలమత్తూరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. జై తెలుగుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత కేవలం టీడీపీ ఆవిర్భావంతో ప్రారంభమైందన్నారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చైతన్యం కల్పించిన ఘనత కూడా స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కొనియాడారు.

## యువగళం పాదయాత్రలో సోషల్ మీడియానే కీలకం: పరిటాల శ్రీరామ్




టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయడానికి ఐటీడీపీ, సోషల్ మీడియాలే కీలకంగా వ్యవహరించాలని టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఇనచార్జ్ పరిటాలశ్రీరామ్ పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఐటీడీపీ, సోషల్ మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఏప్రిల్ 1వతేదీన ధర్మవరంలోకి అడుగుపెడుతుందని, ఈ పాదయాత్రకు ఐటీడీపీ , సోషల్ మీడియా ప్రతినిధులు భారీ ఎత్తున తరలివచ్చి యాత్ర ముగిసే వరకు ఉండి విజయవంతం చేయడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సోషల్ మీడియా పార్లమెంట్ కోఆర్డినేటర్ తోట వాసుదేవ, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు మందలసురేశ్, నాయకులు చెలిమి శివరాం, నాగేంద్ర పాల్గొన్నారు.

శ్రీరామ నవమి సందర్భంగా దెందులూరు నియోజక వర్గం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పాలకొల్లు ఎమ్మెల్యే డా॥నిమ్మల రామానాయుడు.





ఉయ్యూరు టౌన్ పరిధిలో దండమూడి ట్రస్ట్, దండమూడి చౌదరి ఆధ్వర్యంలో టిడిపి మాజీ శాసనసభ్యులు బోడె ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథం, మండల పార్టీ అధ్యక్షులు కుటుంబరావు, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమలు ప్రభాకర్ రావు, జంపాన పోలా గార్ల చేతుల మీదగా ఉపాధి నిమిత్తం రాంబాబుకి బండి అందజేశారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

## ఎమ్మెల్సీ ఫలితాలతో నైరాశ్యంలో వైసిపి

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయిందని చెప్పాలి. నాలుగు ఎమ్మెల్సీ స్థానాలను తెలుగుదేశం గెలవడం రాష్ట్ర రాజకీయాలను బాగా ప్రభావితం చేశాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ నేతల్లో, శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఆరు స్థానాలు గెలుచుకున్న అధికార పార్టీలో ఆశలు ఆవిరి అయిపోయాయన్న వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీలో నైరాశ్యం, నిరుత్సాహం చోటుచేసుకున్నాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గెలుపొందడం వైసిపి లో మరింత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. జగన్ ఒక నియంత, పార్టీలో ఆయన ఆధిపత్యానికి తిరుగు లేదన్నది ఇన్నాళ్లు అనుకుంటున్న విషయం. ఆయనకు ఎదురు నిలబడి ప్రశ్నించే ధైర్యం ఎవరికి లేదన్నది ఇప్పటిదాకా ఉన్న అభిప్రాయం అందరిలోనూ ఉండేది. టిడిపి అభ్యర్థి విజయభేరితో అభిప్రాయం పటాపంచలై ఆ పార్టీ గుండెల్లో భయం, వణుకు మొదలైంది. జగన్ నియంతృత్వం పోకడలను సొంత పార్టీ నేతలు భరించలేకపో తున్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే అది ఎన్నికల్లో బహిర్గతమైపోయింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వైసిపి పార్టీ ఎమ్మెల్యేలలో ఇంతకాలం అణగారి ఉన్న తిరుగుబాటు ధోరణి ఇప్పటికీ గాని బహిర్గతం కాలేకపోయింది. దేనికైనా అవకాశం రావాలి అనడానికి ఇదొక చక్కటి ఉదాహరణ. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్యాంపు నిర్వహించారు. మాక్ పోలింగ్ పేరిట క్లాసులు తీశారు. నిఘా పెట్టారు. హామీలను నెరవేరుస్తామనడమే కాకుండా కొత్తగా మరికొన్ని హామీలు ఇచ్చారు. అధికార పక్షానికి ఉన్న అవకాశాలు అన్నింటిని ఎన్నికల్లో వాడారు. అయినా ఓటమి తప్ప లేదు అధికార పార్టీకి. అధికారులకు ముఖ్యంగా పోలీసులకు ఎన్నికల ఫలితాలు హెచ్చరికగా చెప్పాలి. ప్రజల్లో తీర్పును గౌరవించకుండా కుంటి సాకులు చెబుతూ ప్రజలను ఇంకా నమ్మించటానికి వైసిపి పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. పట్టభద్రులు ఇచ్చే తీర్పు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందని, చదువరులైన ఓటర్లు ఇచ్చే తీర్పు ప్రతిపక్షాలకు కనువిప్పు కలిగిస్తోందని ఎన్నికలకు ముందు బీరాలు పలికిన వైసీపీ నేతలు ఆ తర్వాత మాట మార్చి పట్టభద్రులు లబ్ధిదారులు కాదు. మా ఓటర్లు వేరే ఉన్నారని అనడం విచిత్రంగా అనిపిస్తోంది. ఎన్నికల ద్వారా ప్రజల్లో వైసిపిపై నమ్మకం పోయిందన్న నిజం వెల్లడైంది. జగన్ సొంత పార్టీ ఎమ్మెల్యేల విశ్వాసం కోల్పోతున్నారన్న విషయం బహిర్గతమైంది. ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లేవు. అవినీతిని కేంద్రీకృతం చేశారు. అన్ని వనరులను జగనే దోచుకోవడం మొదలుపెట్టారు. సంక్షేమం ముసుగులో అభివృద్ధిని గాలికి వదిలేశారు. జగన్ తనకు తాను ఒక హీరోగా భావిస్తున్నట్టు కనిపిస్తోంది., కానీ ప్రజలు మాత్రం ఆయన వికృత చేష్టలు చూసి విలన్ అనుకుంటున్నారు. ముందు ముఖ్యమంత్రి నేలపై నడవటం నేర్చుకోవాలి. ఓటమి పరాభవంతో దుర్యోధనుడి కుతంత్రాలకు స్వస్తి పలకాలి. వై నాట్ 175, 30 ఏళ్లు అధికారంలో ఉంటాననే అహంకారపూరితమైన వ్యర్థ ప్రేలాపనలు మానుకోవాలి. ఎమ్మెల్యేలు బానిసలు కాదు. వారికి వ్యక్తిత్వం ఉంటుంది. అవసరం వచ్చినప్పుడు తడాఖా చూపిస్తారన్న వాస్తవాన్ని జగన్ గ్రహించగలగాలి పార్టీలో తన్నుకొచ్చిన ధిక్కార స్వరాలను పరిగణనలోకి తీసుకొని, ప్రజల్లో వచ్చిన మార్పును గమనించి కనీసం ఈ ఒక్క సంవత్సరం అయినా మంచి పనులు చేయడానికి ఉపక్రమించాలి. మంచి చేస్తానంటే ఎవరూ వద్దన్నారు. అమరావతి, పోలవరం కడతానంటే ఎవరూ అడ్డుపడరన్న విషయం జగన్ అర్థం చేసుకోవాలి. అధికారం శాశ్వతం కాదని, అది ఎవరికి ఇవ్వాలో నిర్ణయించేది ప్రజలన్న విషయం జగన్ కు బోధపడితే మంచిది.

# ప్రభుత్వ విప్ కాపు ఇసుక అక్రమ దందా

- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నాయకత్వంలో వైసీపీ నాయకులు రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని హగరి నది నుండి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా కర్నాటకకు తరలిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, గురువారం డి.హిరేహాల్ మండలం నుండి ఇసుకను బళ్ళారికి తరలిస్తున్న టిప్పరును కర్ణాటక పోలీసులు పట్టుకున్నారన్నారు. పట్టుబడిన టిప్పర్ డ్రైవరు సిద్ధాపురం తాండాకు చెందిన వ్యక్తిగా బళ్ళారి పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. నాడు-నేడు పనుల ముసుగులో ఇసుకను టిప్పర్ల ద్వారా బళ్ళారి, బెంగుళూరు నగరాలకు తరలిస్తూ, కాపు రామచంద్రారెడ్డి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడని విమర్శించారు. ఇసుక, మద్యం స్మగ్లింగులో ఆరితేరిన ఎమ్మెల్యే తన అక్రమాలకు రాయదుర్గాన్ని అడ్డాగా మార్చుకున్నాడన్నారు. డి. హిరేహాల్ మండలంలోని తిమ్మలాపురం, కాదలూరు తదితర ప్రాంతాల నుండి మార్కెట్ యార్డు ఛైర్మన్ భోజరాజ నాయక్ మరికొందరు వైసిపి నాయకులు ప్రతిరోజూ ఇసుకను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్న వాస్తవాన్ని తనతోపాటు ఆయా గ్రామాల ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా చర్యలు ఉండడం లేదన్నారు. తాను కాపు అక్రమాలను ప్రశ్నించే ప్రతిసారి అతని అక్రమ లావాదేవీల్లో భాగస్వామిగా ఉన్న భోజరాజు నాయక్ పేరిట ఎమ్మెల్యే తప్పుడు ప్రకటనలు ఇప్పిస్తుంటాడన్నారు. వారు తనపై ఎంతగా దిగజారి తప్పుడు ప్రచారం చేయించినా కాపు అవినీతిని ఎండగడుతూనే ఉంటానన్నారు. ఇసుక తరలింపుపై తిమ్మలాపురం గ్రామస్తులు ఏకంగా జిల్లా కలెక్టరు, ఎస్పీ.లకు మొరపెట్టుకున్నా, కాపు ఇసుక దందాకు కళ్లెం పడలేదన్నారు. బొమ్మనహాల్, డి.హీరేహాల్ మండలాల నుండి బళ్ళారికి తరలి వెళుతున్న ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లను అప్పుడప్పుడు కర్ణాటక పోలీసులు పట్టుకుంటున్నారన్నారు. ఇక్కడి పోలీసులు మాత్రం కాపు అక్రమ వ్యాపారాలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు వైసీపీ నాయకుల అక్రమ ఇసుక, మద్యం వ్యాపారాలను అరికట్టడానికి శ్రద్ధ చూపాలని కాలవ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాపు రామచంద్రారెడ్డి ఇసుక దోపిడీ స్థలాలను తాము స్వయంగా సందర్శించి, అతని అక్రమ బాగోతాలను ప్రజలకు తెలియజేస్తామని హెచ్చరించారు.

# హాఫ్ డే స్కూల్స్ ఎప్పటి నుంచి?

- అనగాని సత్యప్రసాద్, శాసనసభ్యులు



మార్చి నెల పూర్తయినా ఏపీలో మొదలుకాని ఒంటిపూట బడులు. దశాబ్ధాలుగా స్కూళ్లకు ఒంటిపూట బడుల నిర్వహణ. ఎండ తీవ్రత వల్ల పిల్లలు రోజంతా బడిలో ఉంటే అస్వస్థతకు గురయ్యే ప్రమాదం. హాఫ్ డే స్కూల్స్ నిర్వహణపై ప్రశ్నించిన టీచర్లపై మంత్రి బొత్స అవహేళన వ్యాఖ్యల గురించి టిడిపి శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్ ముఖ్యమంత్రి కి రాసిన బహిరంగ లేఖలో ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి ప్రతాపానికి బయటకు రావాలంటే పెద్దవాళ్లే భయపడుతున్నారు. అలాంటిది చిన్న పిల్లలు ఉదయం నుంచి సాయంత్రం వరకూ స్కూల్లో ఎలా ఉండగలరు? మార్చి నెల ముగుస్తున్నా రాష్ట్రంలో ఒంటిపూట బడులు పెట్టకపోవడం ఏమాత్రం సమంజసం కాదనే విషయాన్ని ఈ లేఖ ద్వారా మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అకడమిక్ క్యాలెండర్ ప్రకారం మార్చి మొదటి లేదా రెండో వారంలో ఒంటిపూట బడులు పెట్టడం దశాబ్ధాలుగా అమలవుతోంది. కానీ మార్చి నెలాఖరు దాటిపోతున్నా ఒంటిపూట బడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడం ఒక్క రాజారెడ్డి రాజ్యాంగంలోనే సాధ్యమవుతోంది. ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఒంటిపూట బడులకు ఎగనామం పెట్టారని స్పష్టంగా అర్ధమవుతోంది.

విద్యార్థులపై కోపాన్ని అభం శుభం తెలియని చిన్నారులపై చూపిస్తారా?

ఎండలకు పిల్లలు అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందనే కారణంగా హాఫ్ డే స్కూల్స్ పెడుతున్నారు. దాన్ని మీరు ఎలా ఆపేస్తారు? ఏప్రిల్ నెల రానే వస్తోంది. ఇంకెప్పుడు పెడతారు ఒంటిపూట బడులు? పైగా దీనిపై ప్రశ్నించిన ఉపాధ్యాయులపై విద్యామంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేయడం సిగ్గుచేటు. ఒంటిపూట బడులు పిల్లలకా? మీకా అంటూ టీచర్లను మంత్రి చులకనగా మాట్లాడటం నీతిమాలినచర్య. ఏసీ రూముల్లో, ఏసీ కార్లలో తిరిగే ముఖ్యమంత్రి, మంత్రులకు స్కూలు పిల్లల కష్టాలు ఏం తెలుస్తాయి?

అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఒక్క బడినైనా పూర్తిస్థాయిలో సందర్శించారా? పిల్లల ఇబ్బందులు తెలుసుకున్నారా? పట్టుమని పదిరోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించమంటే అన్ని రోజులు మా వల్ల కాదని వైసీపీ నేతలు కళ్లు తేలేస్తారు. చిన్నపిల్లలు మాత్రం మండే ఎండల్లో రోజంతా స్కూళ్లలో ఉండాలా? ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయులపై కక్షసాధింపు ధోరణి పక్కనపెట్టాలి. విద్యార్థుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ 1 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సీఎం జగన్ వరుసగా ఢిల్లీ పర్యటనలకు వెళ్తూ వస్తున్నారు తప్ప కేంద్రం నుండి రాష్ట్రానికి ఏమి తీసుకువచ్చారు అనేది ఇంతవరకూ చెప్పలేదు.. రాష్ట్ర ప్రయోజనాల కోసం పర్యటిస్తే చెప్తారు. సొంత అవసరాల కోసం తిరుగుతున్నారు కదా?. - ఏలూరు సాంబశివరావు, ఎమ్మెల్యే

# "పేదల ఆరోగ్యానికి 'సంజీవని"

మంగళగిరి ప్రజల ఆరోగ్య భద్రతకు లోకేష్ కంకణం

గ్రామీణ ప్రజల కోసం సంజీవని ఆరోగ్య రథం

మంగళగిరి, తాడేపల్లిలో రెండు సంజీవని వైద్య కేంద్రాల ఏర్పాటు

ఈ కేంద్రాలతో పేదలకు అందుబాటులో అత్యాధునిక వైద్యసేవలు

200 రకాలకు పైగా రోగ నిర్ధారణ పరీక్షలు...మందులు అన్నీ ఉచితంగానే%ా

8 నెలల కాలంలో 50 వేల మందికి పైగా పేదలకు వైద్య సేవలు





అందరికీ ఆరోగ్యమస్తు.. ప్రతి ఇంటికీ శుభమస్తు...ఇదీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లక్ష్యం. తన లక్ష్యాన్ని ఆలోచనలతోనే సరిపెట్టకుండా కార్యరూపంలోకి నారా లోకేష్ తీసుకొచ్చారు. డబ్బుల్లేక సకాలంలో అవసరమైన వైద్యసేవలందక ఏ ఒక్క పేదోడు అనారోగ్యంతో బాధపడకూడదనే ఉద్దేశంతో ఓ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సంజీవని ఆరోగ్య రథం, సంజీవని వైద్య కేంద్రాలు నెలకొల్పి పేదల ఇళ్లల్లో వెలుగులు నింపారు. వైద్య కేంద్రాలు, ఆరోగ్య రథం ద్వారా కేవలం వైద్య పరీక్షలతో మాత్రమే సరిపెట్టకుండా ఉచిత మందుల పంపిణీతో పాటు 200 రకాల రోగ నిర్ధారణ పరీక్షలను కూడా ఉచితం నిర్వహిస్తున్నారు. ఈ మూడు వైద్య సేవలను ప్రారంభించిన ఎనిమిది కాలంలోనే 50 వేల మందికి పైగా రోగులకు సేవలందించారు.

తొలుత ఆరోగ్య రథంతో సేవలు

టీడీపీ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్ గా నారా లోకేష్ ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు సైతం డబ్బు ఖర్చు చేయలేని నిరుపేదలకు అండగా నిలవాలని నిర్ణయించారు. మంగళగిరి నియోజకవర్గంలో గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా నింపేలా సంజీవని ఆరోగ్య రథం పేరుతో మొబైల్ హాస్పిటల్ ఆలోచనకు కార్యరూపం ఇచ్చారు. పేదలకు ఉచితంగా వైద్య సేవలందించడానికి గత సంవత్సరం ఆగస్టు 10న సంజీవని ఆరోగ్య రథాన్ని దుగ్గిరాల టీడీపీ కార్యాలయం వద్ద నారా లోకేష్ ప్రారంభించారు. సంజీవని ఆరోగ్యరథంలో అత్యాధునిక చికిత్స పరికరాలు, పరీక్ష యంత్రాలు, నెబ్యులైజర్, ఆక్సిజన్ వంటి ఎమర్జెన్సీకి అవసరమైన సామాగ్రిని నారా లోకేష్ సొంత ఖర్చులతో సమకూర్చారు. ఈ వాహనంలో ఒక జనరల్ ఫిజిషియన్, క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్, ఫిమేల్ నర్స్, కాంపౌండర్ ఉంటారు. ఈ ఆరోగ్య రథం వద్దే 200కి పైగా రోగనిర్ధారణ పరీక్షలను పూర్తిగా



ఉచితంగా చేస్తున్నారు. అవసరమైనవారికి మందులు కూడా ఉచితంగానే అందజేస్తున్నారు. ఈ ఆరోగ్య రథం ఏ ఊరులో, ఏ సమయంలో సేలందిస్తుందో ముందుగానే ఆయా గ్రామస్తులకు సమాచారం అందిస్తారు. ఆరోగ్య రథం అందించే సేవలన్నీ ఉచితంగానే అందజేస్తామని ఆయన తెలిపారు. రెండు సంజీవని ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు సంజీవని ఆరోగ్య రథం ద్వారా గ్రామీణవాసులకు వైద్యసేవందిస్తుంటే, మంగళగిరి, తాడేపల్లి వాసులకు కూడా అత్యాధునిక వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని లోకష్ భావించారు. ఇందులో భాగంగా ఈ రెండు ప్రాంతాల్లో సంజీవని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతేడాది ఆగస్టు 16న మంగళగిరిలోని టిప్పర్ల బజార్ లో సంజీవని ఆరోగ్య కేంద్రాన్ని లోకేష్ ప్రారంభించారు. అదే ఏడాది అక్టోబర్ 20న తాడేపల్లి పట్టణంలో మరో సంజీవని ఆరోగ్య కేంద్రాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అత్యాధునిక చికిత్స పరికరాలు, పరీక్ష యంత్రాలు, ఎమర్జెన్సీకి అవసరమైన సామాగ్రిని తన సొంత ఖర్చులతోనే నారా లోకేష్ సమకూర్చారు. ఈ సంజీవని ఆరోగ్య కేంద్రంలో ఒక జనరల్ ఫిజిషియన్ అయిన డాక్టర్, క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్, ఫిమేల్ నర్స్, కాంపౌండర్ ఉంటారు. 200కి పైగా రోగనిర్ధారణ పరీక్షలు, మందుల కూడా ఉచితంగా అందజేస్తున్నారు.

50 వేల మందికి వైద్య సేవలు

సంజీవని ఆరోగ్య రథం, సంజీవని వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేసిన అనతికాలంలోనే పేదల మన్ననలు పొందాయి. ఈ మూడు వైద్య కేంద్రాలను ప్రారంభించిన ఎనిమిది కాలంలోనే బుధవారం నాటికి 50 వేల మంది పేద రోగులు అత్యాధునిక వైద్యసేవలు పొందారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా...నారా లోకేష్ ఆసుపత్రి ఉందన్న ధీమా పేదల్లో కలిగింది. ఇపుడు మంగళగిరి నియోజకవర్గం ప్రజల ఆరోగ్య భద్రతకు సంజీవని వైద్య కేంద్రాలు భరోసా నింపుతున్నాయి.

సంక్షేమ సంకల్పమున్న నేత లోకేష్

సాధారణంగా గెలిచిన తరవాత, తమ పార్టీ అధికాంలోకి వచ్చాక ప్రజల మంచీ చెడులు చూసే నేతలుండడం సహజం.ఇందుకు భిన్నంగా, తమ పార్టీ అధికారంలోకి రాకున్నా, తాను నమ్ముకున్న ప్రజలు ఓడించినా...సేవ చేయాలన్న తన సంకల్పాన్ని నారా లోకేష్ విడిచిపెట్టలేదు. గెలుపోటములు సంబంధ లేకుండా, పార్టీలకతీతంగా ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ వారి బాగోగులను చూసుకోవడమే లోకేష్ బాధ్యతగా పెట్టుకున్నారు. ఉచిత వైద్య సేవలందించడం ద్వారా నియోజక వర్గ ప్రజల ఆరోగ్యానికి వెన్నుదన్నుగా నిలిచారు.








చైతన్యరథం
https://www.telugudesam.org/

యూపీఏ హయాంలో సీబీఐ, నాటి గుజరాత్ సీఎం మోదీకి ఫేక్ ఎన్‌కౌంటర్ కేసులో నిందితుడిగా చేర్చేలా తనపై ఒత్తిడి తీసుకొచ్చింది. అయినా సరే బీజేపీ ఏలాంటి రాద్ధాంతం చేయలేదు. దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందంటూ ప్రతిపక్షాలను విమర్శించారు.

- అమిత్‌షా, కేంద్ర హోంమంత్రి



## గుడిలో కూలిన బావి పైకప్పు: 12 మంది మృతి



ఇండోర్‌లోని ఒక దేవాలయంలో గల బావి వద్ద పెనుప్రమాదం సంభవించి దాదాపు 25 మంది బావిలో పడిపోయారు. అందులో 12 మంది భక్తులు మృతి చెందారు. గురువారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు ఇండోర్‌లోని శ్రీ బేలేశ్వర్ మహాదేవ్ ఝులేలాల్ ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో ఉన్న దిగుడు బావిలోకి దిగేందుకు మెట్లున్నాయి. వాటి ద్వారా భక్తులు లోపలికి దిగి పురాతన బావిని సందర్శించడం సహజం. అదేమాదిరిగా భక్తులు గురువారం కూడా పెద్దసంఖ్యలో బావిలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో బావి పైనున్న పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. దాంతో బావిలోపల, వెలుపల ఉన్న 25 మంది బావిలోకి పడిపోయారు. దాంతో ఆ ప్రాంతమంతా భయాందోళ నల మధ్య హాహాకారాలు చెలరేగాయి. బావిదగ్గరలో ఉన్న భక్తులకు ఏం జరిగిందో మొదట అర్థం కాలేదు. తామున్న ప్రాంతంలోకి ఏదో ప్రమాదం ముంచుకొస్తోందని భయభ్రాంతులై సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ పరుగులు తీశారు. శ్రీరామ నవమి సందర్భంగా పటేల్ నగర్‌లోని ఆలయంలో భక్తులు ప్రార్థనలు చేస్తున్న సమయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఈ ఘటన జరిగింది. రామ నవమి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మెట్ల బావిలో పడిన వారిని రక్షించేందుకు ప్రయత్నాలు కొనసాగు తున్నాయి. సమాచారం మేరకు ఇండోర్ పోలీస్ కమిషనర్ సహా సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నా రు. వీడియో ఫుటేజ్‌లో పోలీసులు తాళ్లను ఉపయోగించి ప్రజలను బయటకు లాగడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపించింది. ఇప్పటివరకు ఎనిమిది మందిని రక్షించగా ఇంకా 17 మంది చిక్కుకుపోయినట్లు సమాచారం. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. రెస్క్యూ ఆపరేషన్‌ను వేగవంతం చేయాలని ఇండోర్ కలెక్టర్, ఇండోర్ కమిషనర్‌ను సీఎం చౌహాన్ ఆదేశించారు. ఇండోర్ జిల్లా యంత్రాంగంతో సీఎంఓ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఇండోర్ పోలీసు, జిల్లా యంత్రాంగం ఉన్నతాధికారులు సంఘటనా స్థలంలో ఉన్నారు. భక్తులను తరలించడానికి ప్రయత్నాలు చేస్తు న్నారు. కొంతమందిని కూడా రక్షించారని ముఖ్యమంత్రి కార్యాల యం తెలిపింది. 'బేలేశ్వర్ మహాదేవ్ జులేలాల్ ఆలయం నుంచి దాదాపు 8 మందిని ఖాళీ చేయించి ఆసుపత్రికి పంపారు. పోలీసులు, జిల్లా యంత్రాంగం, ఎస్‌డీఆర్‌ఎఫ్‌తో సహా అడ్మిని స్ట్రేషన్ అక్కడికక్కడే ఉన్నారు. అనేక అంబులెన్స్‌లను మోహరిం చారు.' సంఘటనా స్థలానికి పరిపాలన సిబ్బంది చేరుకున్నారు. ప్రమాదం తరువాత ఆలయాన్ని ఖాళీ చేయించారు. ఆలయ ప్రాంగణంలోకి ప్రజలను రానివ్వకుండా పోలీసు బృందాన్ని కూడా స్థలంలో మోహరించారు. రక్షించిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

## ఆప్ బ్యానర్ల ప్రచారోద్యమం



నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు నిరసనగా గురువారం నుంచి అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని 'మోదీ హటావో, దేశ్ బచావో' కార్యక్రమాన్ని ప్రారంభించింది. దేశంలోని 22 రాష్ట్రాల్లో అనేక భాషల్లో బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జాతీయ కన్వీనర్ గోపాల్ రాయ్ తెలిపారు. పౌరులకు చేసిన బీజేపీ వాగ్దానాలు ఇంకా నెరవేర్చలేదనే సందేశాన్ని దేశవ్యాప్తంగా పంపడమే ఈ ప్రచారం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాయ్ చెప్పారు. 'బీజేపీ తన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందన్న సందేశాన్ని దేశమంతటా పంపడమే ఈ ప్రచారం లక్ష్యం. రైతులకు ఇచ్చిన వాగ్దానాలు ఇంకా నెరవేర్చలేదు. సమస్యల పరిష్కారానికి బదులుగా, బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ ప్రచారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 10 నుంచి దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ఇలాంటి పోస్టర్లు ఏర్పాటు చేస్తామని రాయ్ తెలిపారు.

## కథువాలో భారీ పేలుడు, లైవ్ గ్రెనేడ్ స్వాధీనం

జమ్మూ కశ్మీర్‌లోని కథువా జిల్లాలోని సరిహద్దు కుగ్రామంలో అనుమానాస్పద ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) పేలుడు సంభవించిందని, భూమిలో భారీ బిలం ఏర్పడిందని అధికారులు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి జరిగిన పేలుడు నేపథ్యంలో సరిహద్దు బెల్ట్‌లు, జమ్మూ-పఠాన్‌కోట్ హైవే వెంబడి భద్రతా బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉంచబడ్డాయి. గురువారం ఉదయం ఆ ప్రాంతంలో జరిపిన సోదాల అనంతరం లైవ్ గ్రెనేడ్ లభించిందని కథువా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్‌ఎస్‌పి) శివదీప్ సింగ్ జమ్వాల్ పీటీఐకి తెలిపారు. "బుధవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో శక్తిమంతమైన పేలుడు సంభవించినట్లు సమాచారం అందింది. మేము ఈ ఉదయం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాము. బాంబ్ స్క్వాడ్ బృందం నమూనాలను సేకరించి పరీక్షకు పంపింది" అని తెలిపారు.

## కలసి రండి, బీజేపీని ఓడిద్దాం : మమతా బెనర్జీ



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభిషేక్ బెనర్జీతో కలిసిబుధవారం రెడ్ రోడ్ ధర్నా వేదికపై డమ్మీ వాషింగ్ మెషీన్‌తో 'వాషింగ్ మెషిన్ బీజేపీ' ప్రత్యేక నిరసనను ప్రారంభించారు. ముఖ్యమంత్రి వాషింగ్ మిషన్ లోపల నల్లని మురికి పట్టిన బట్టలు వేసి తెల్లటి స్వచ్ఛమైన బట్టలు తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ప్రతిపక్ష పార్టీల ఐక్యత కోసం పిలుపునిచ్చారు. నాయకత్వం ముఖ్యం కాదని, బీజేపీ ఓటమే విపక్షాల లక్ష్యం కావాలని ఆమె చెప్పారు.

"ప్రతి ప్రతిపక్ష పార్టీలు ఏకతాటిపైకి వచ్చి బీజేపీతో పోరాడాలి. బీజేపీని కుర్చీ నుంచి తొలగించాలి. నాయకుడు ఎవరన్నది ముఖ్యం కాదు. ఇది దేశాన్ని రక్షించే పోరాటం. ఇది దేశ ప్రజలకు, బీజేపీకి మధ్య ప్రత్యక్ష పోరు" అని అన్నారు. కేంద్రప్రభుత్వం హెూదాను నిర్వీర్యం చేసిందని ఆరోపిస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో రెండు రోజుల ధర్నా చేస్తున్నారు.

## దేశంలో 3,016 కోవిడ్ కేసులు నమోదు

గురువారం నవీకరించబడిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశంలో ఒకే రోజు 3,016 తాజా కరోనా వైరస్ కేసులు పెరిగాయి. ఇది దాదాపు ఆరు నెలల్లో అత్యధికం. అయితే క్రియాశీల కేసులు 13,509కి పెరిగాయి. గతేడాది అక్టోబర్ 2న మొత్తం 3,375 కేసులు నమోదయ్యాయి. దేశంలోని కోవిడ్-19 మరణాల సంఖ్య 14 తాజా మరణాలతో 5,30,862కి పెరిగింది. మహారాష్ట్రలో మూడు, ఢిల్లీ నుంచి ఇద్దరు, హిమాచల్ ప్రదేశ్‌లో 24 గంటల వ్యవధిలో ఎనిమిది మంది ఉన్నారు. ఉదయం 8 గంటలకు అప్‌డేట్ చేసిన మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, రోజువారీ సానుకూలత 2.73 శాతంగా నమోదైంది. అయితే వారపు సానుకూలత 1.71 శాతంగా ఉంది. ఇన్ఫెక్షన్ల సంఖ్య 4.47 కోట్లు (4,47,12,692).

## భారతీయ 'శక్తిమంత' మహిళలు

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2023లో అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 8వ స్థానంలో ఉన్నారు. జాబితాలో మమతా బెనర్జీ 13వ స్థానంలో, సోనియా గాంధీ 30వ స్థానంలో, స్మృతి ఇరానీ 37వ స్థానంలో, నీతా అంబానీ 48వ స్థానంలో ఉన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి బివి నాగరత్న, ప్రియాంక గాంధీ, వసుంధర రాజే, మెహబూబా ముఫ్తీ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

## 348 మందిని విడిచిపెట్టాం : పంజాబ్

రాడికల్ బోధకుడు అమృతపాల్ సింగ్‌పై పోలీసుల అణిచివేత సమయంలో ప్రివెంటివ్ కస్టడీలో ఉన్న 360 మందిలో 348 మంది ఇప్పుడు విడుదలయ్యారని పంజాబ్ ప్రభుత్వం అకాల్ తఖ్త్‌కు తెలియజేసింది. మిగిలిన వాటిని కూడా త్వరలో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి సందేశం వచ్చిందని అకల్ తఖ్త్ జతేదార్ వ్యక్తిగత కార్యదర్శి జస్పాల్ సింగ్ గురువారం తెలిపారు.

ఈ వారం ప్రారంభంలో అకల్ తఖ్త్ జతేదార్ గియానీ హర్‌ప్రీత్ సింగ్ అమృతపాల్ సింగ్, అతని సహాయకులపై పోలీసు అణిచివేత సమయంలో పట్టుబడిన సిక్కు యువకులందరినీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.

## యూపీ టు యూకే : అమృత్‌పాల్ వీడియోలు

అమృతపాల్ సింగ్ విడుదల చేసిన వీడియో సందేశం మూడు రోజుల క్రితం ఉత్తరప్రదేశ్‌లో రికార్డ్ చేసి యూకే నుంచి అప్‌లోడ్ చేశారు. ఇది మూడు ఐపీ చిరునామాల ద్వారా పంపిణీ చేసినట్లు సమాచారం. ఖలిస్థానీ అనుకూల నాయకుడు బుధవారం వీడియోను అప్‌లోడ్ చేసి, అతనిపై పోలీసు చర్యను సిక్కు సంఘంపై 'దాడి' అని పేర్కొన్నాడు. 'నేను చాలా ఉత్సాహంగా ఉన్నా'నని సింగ్ వీడియోలో చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మాది సార్వభౌమత్వ దేశం. ప్రజల అభీష్ట మేరకే నిర్ణయం తీసుకుంటాం. విదేశాల ఒత్తిడి ఆధారం ఎటువంటి నిర్ణయం తీసుకోం. మా అంతర్గత వ్యవహారాల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దు : బెంజిమెన్ నెతన్యాహు, ఇజ్రాయేల్ ప్రధాని

# యుద్ధ ట్యాంకులకు స్వస్తి

### రష్యన్ సైనికుల క్రమశిక్షణారాహిత్య ఫలితం

మాస్కో - రష్యన్ సైనికుల అరాచక ప్రవర్తన రష్యాకు తీరని నష్టాన్ని కలిగించాయి. అతిగా మద్యం సేవించి యుద్ధ ట్యాంకుల వినియోగంలో వ్యూహాత్మకంగా వ్యవహరించకపోవడంతో వేల సంఖ్యలో ట్యాంకులు నాశనం కావడం, వందల సంఖ్యలో ట్యాంకులు ఉక్రెయిన్ స్వాధీనం కావడం వంటి చేదు అనుభవంతో ట్యాంకుల ఉక్రెయిన్ యుద్ధంలో ట్యాంకుల వినియోగాన్ని రష్యా తగ్గించింది. బ్రిటీష్ ఇంటెలిజెన్స్ అందించిన వివరాల ప్రకారం, ఉక్రెయిన్ యుద్ధం కోసం తలపెట్టిన ఈ యుద్ధట్యాంకుల నిర్మాణంలో రష్యన్ కార్మికుల క్రమశిక్షణా రాహిత్యం, తయారీలో లోపాల కారణంగా వీటి నిర్మాణంలో భారీ నష్టాలకు దారి తీయడంతో రష్యా నిలిపివేసింది. 10వ ట్యాంక్ రెజిమెంట్ 3వ ఆర్మీ కార్ప్స్‌లో భాగం దండయాత్రలో ఉపయోగించేందుకు మొట్టమొదటి ట్యాంకు నిర్మాణ కార్యక్రమం ఇది. ఇటీవలి వారాల్లో మాస్కో సమీపంలోని బఖ్‌ముత్‌ను స్వాధీనం చేసుకోవడంలో విఫలమైన తర్వాత దానిని రక్షించే ఉక్రెయిన్ దళాలను చుట్టుముట్టాలని ఆశిస్తూ, దొనేత్సక్ ప్రాంతంలోని అవదివ్కా వైపు దృష్టి



సారించింది. దాని 10వ ట్యాంక్ రెజిమెంట్ నగరంలో గణనీయమైన సంఖ్యలో ట్యాంకులు కోల్పోయింది. అయితే స్వల్ప లాభాలను మాత్రమే సాధించింది. గత ఏడాది ఫిబ్రవరిలో వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌పై దాడిని ప్రారంభించినప్పటి నుంచి రష్యా కనీసం 1,900 ట్యాంకులను కోల్పోయిందని పశ్చిమ విశ్లేషకుల అభిప్రాయం. రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, అవదివ్కా చుట్టూ రష్యన్ దళాల భారీ నష్టాలకు పదేపదే వ్యూహాత్మక వైఫల్యాలు కారణమని ఆరోపించారు. '10వ ట్యాంక్ రెజిమెంట్ నష్టాలు ఎక్కువగా వుహ్లెదార్ పట్టణం చుట్టూ ఇతర ఇటీవలి విఫలమైన రష్యన్ సాయుధ దాడుల మాదిరిగానే వ్యూహాత్మకంగా లోపభూయిష్ట ఫ్రంటల్ దాడుల కారణంగా ఉండవచ్చునని మంత్రిత్వ శాఖ తెలిపింది. క్రమశిక్షణ రాహిత్యం, పేలవమైన నైతికత కారణంగా ఈ నిర్మాణం దెబ్బతిన్నట్లు నివేదించబడింది. ఉక్రెయిన్ నుంచి అందిన సమాచారం ప్రకారం, కొత్తగా ఏర్పడిన 3వ ఆర్మీ కార్ప్స్ నుంచి సైనికులు తరచుగా మద్యం మత్తులో వాడుకలో లేని ఆయుధాలను ఉపయోగిస్తున్నారు. బెలారస్లో తక్కువ శిక్షణ పొందారు. ఆత్మాహుతి మిషన్లలో కవచాన్ని ఉపయోగించేందుకు రష్యా దళాలు చేస్తున్న ప్రయత్నాలు మరింత ప్రబలంగా మారాయి. మాస్కో 1,900 ట్యాంకులను కోల్పోయింది, ఇందులో 1,147 ధ్వంసమయ్యాయి. 500 కంటే ఎక్కువ క్రైవ్ స్వాధీనం చేసుకుంది. దండయాత్ర జరిగిన 13 నెలల్లో ఆర్మర్డ్ వాహనాలు, ఆర్టిలరీ హెూవిట్జర్లు సహా మొత్తం దాదాపు 10,000 మిలిటరీ హార్డ్‌వేర్లను రష్యా దళాలు పోగొట్టుకున్నాయని విశ్లేషకులు తెలిపారు. మంగళవారం పట్టణం కోసం యుద్ధం కొనసాగుతుండగా, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబా, ఉక్రేనియన్ భూభాగంలోని ప్రతి చదరపు మీటరు నుంచి రష్యన్ దళాలు విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.

## రాహుల్‌కు న్యాయ స్వాతంత్ర్యం ఉంది: జర్మనీ



బెర్లిన్ - కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటు నుంచి సస్పెన్షన్‌కు సంబంధించిన తీర్పును తాము గమనించామని జర్మనీ గురువారం తెలిపింది. 'భారత ప్రతిపక్ష రాజకీయ నాయకుడు రాహుల్ గాంధీపై న్యాయస్థానం తీర్పుతో పార్లమెంటరీ ఆదేశాన్ని సస్పెండ్ చేయడాన్ని గమనించాము. అయితే రాహుల్ గాంధీ తీర్పుపై అప్పీల్ చేయగల స్థితిలో ఉన్నా'రని జర్మన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. జర్మన్ ప్రభుత్వ యాజమాన్యంలోని అంతర్జాతీయ బ్రాడ్‌కాస్టర్ డ్యుయిష్ వెల్లేలో (డిడబ్ల్యు)ప్రసారమైన ప్రెస్ బ్రీఫింగ్ సందర్భంగా, ఈ తీర్పు నిలుస్తుందా లేక సస్పెన్షన్‌కు ఏదైనా ప్రాతిపదిక ఉందా అనేది రాహల్ అప్పీలులో తేలుతుందని విదేశాంగ ప్రతినిధి పోస్టు చేసిన ట్విటర్‌లోని సారాంశాన్ని బెర్లిన్‌లోని డిడబ్ల్యు చీఫ్ ఇంటర్నేషనల్ ఎడిటర్ రిచర్డ్ వాకర్ వివరించారు. కేసులో న్యాయ స్వాతంత్ర్యం, ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రాల ప్రమాణాలు వర్తిస్తాయని తాము ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వారం ప్రారంభంలో అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ప్రిన్సిపల్ డిప్యూటీ స్పోక్స్‌పర్సన్ వేదాంత్ పటేల్ మాట్లాడుతూ భారత కోర్టుల్లో రాహుల్ గాంధీ కేసును అమెరికా పరిశీలిస్తోందని అన్నారు.

## రెండు సైనిక శిక్షణ విమానాలు ఢీ,

న్యూయార్క్- ఆర్మీ ధాపర్స్ ట్రైనింగ్ మిషన్ సమయంలో మిడ్-ఎయిర్ ఢీకొన్నాయి. ప్రాణనష్టం జరిగిందా లేదా అనేది వెంటనే స్పష్టంగా తెలియరాలేదని, సిబ్బంది పరిస్థితి తెలియదని అందిన సమాచారం. బుధవారం రాత్రి కెంటకీపై శిక్షణ మిషన్‌లో రెండు యునైటెడ్ స్టేట్స్ ఆర్మీ హెలికాప్టర్లు ఢీకొన్నాయని ఆర్మీ ప్రతినిధి తెలిపారని న్యూయార్క్ టైమ్స్ గురువారం నివేదించింది.

## శ్వాసకోశ ఇబ్బందులతో పోప్ ఫ్రాన్సిస్ ఆసుపత్రిలో చేరిక



వాటికన్ సిటీ - ఇటీవలి రోజుల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొన్న పోప్ ఫ్రాన్సిస్ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు. కొద్ది రోజులు ఆయన ఆసుపత్రిలోనే ఉండి చికిత్స తీసుకుంటారని వాటికన్ తెలిపింది. 86 ఏళ్ల ఫ్రాన్సిస్‌కు కోవిడ్-19 లేదని. అయితే చాలా రోజుల చికిత్స అవసరమని వాటికన్ ప్రతినిధి మాటియో బ్రూనీ చెప్పారు. 2021 జులైలో రోమ్‌లోని జెమెల్లి హాస్పిటల్‌లో 10 రోజులు గడిపిన తర్వాత ఆయన పెద్దపేగు 13 అంగుళాలు తొలగించారు. ఆ తర్వాత ఆసుపత్రిలో చేరడం ఇదే మొదటిసారి. బ్రూనీ మాట్లాడుతూ, ఫ్రాన్సిస్ ఇటీవలి రోజుల్లో శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని, పరీక్షల కోసం జెమెల్లికి వెళ్లారని చెప్పారు.

## సూకీ పార్టీపై వేటు

న్యూయార్క్ - సైనిక పాలకుల నిర్బంధంలో ఉన్న మయన్మార్ మాజీ అధ్యక్షురాలు ఆంగ్ సాన్ సూకీకి జుంటా పాలకులు మరో ఎదురుదెబ్బ తీశారు. ఆమె పార్టీ నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీని మయన్మార్ సైన్యం నియమించిన ఎన్నికల సంఘం రద్దు చేసింది. రాష్ట్ర మీడియా ఈ అంశం తెలిపింది. ఈ ప్రకటన రాబోయే ఎన్నికలకు వేదికగా నిలిచింది. ఇది రాబోయే సంవత్సరాల్లో జుంటాను అధికారంలో ఉంచుతుంది. ప్రకటనకు ముందు, ఎన్నికల్లో పాల్గొనబోమని ఇప్పటికే ఎన్ఎల్‌డి స్పష్టం చేసింది. ఈ ఎన్నికలు ఒక బూటకమని పేర్కొంది. పార్టీ ఎన్నికల సంఘంలో నమోదు చేయడంలో విఫలమైందని మయన్మార్ టెలివిజన్ తెలిపింది. అలాగే దేశంలోని 39 ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా రద్దవుతాయని చెప్పింది. ఎన్ఎల్‌డి అధికార ప్రతినిధి యు క్యావ్ హ్టే మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నుంచి ప్రకటన వచ్చినప్పటికీ పార్టీ తన కార్యకలాపాలు కొనసాగిస్తుందని చెప్పారు. ▀



ఎన్నారై టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. పాల్గొన్న టీడీపీ అభిమానులు, కార్యకర్తలు

చైతన్యరథం

https://www.telugudesam.org/

యూట్యూబ్‌లో ఏదైనా వీడియో చూస్తున్నప్పుడు అందులోని ఓ సీన్, సన్నివేశం చూడాలనుకుంటే ఆ పదాన్ని వీడియోలో కుడివైపు కింద ఉండే సెర్చ్‌బార్‌లో టైప్ చేస్తే దానికి సంబంధించిన విజువల్స్ వస్తాయి.

# 'స్పామ్'కు చెక్ పెట్టండి

## టెలికం సంస్థలకు తేల్చి చెప్పిన ట్రాయ్!

పలు కార్పొరేట్ సంస్థలు తమ ఉత్పత్తుల ప్రమోషన్స్ కోసం ఫోన్ కాల్స్ చేస్తుంటాయి.. అలా వచ్చే ఫోన్ కాల్స్‌తో ప్రతి ఒక్కరూ చికాకు పడుతుంటారు. ఇటువంటి అనవసర ఫోన్ కాల్స్ బెడద నుంచి కస్టమర్లకు రిలీఫ్ కల్పించేందుకు టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) చర్యలు చేపడుతున్నది. ఇప్పటికే టెలికం నెట్‌వర్క్ సంస్థల యాజమాన్యాలు భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాలతో పలు దఫాలు సమీక్షించింది. యూజర్లను ఇబ్బందుల పాల్జేస్తున్న క్యాంపెయిన్ మెసేజీస్, కాల్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించింది. సదరు ప్రమోషనల్ కాల్స్ నియంత్రణకు తీసుకున్న చర్యలపై తాజాగా మరోమారు సమీక్షించింది.




ఇటువంటి ఫోన్ కాల్స్ బ్యాంకులు, ఫైనాన్సియల్ సంస్థల నుంచి ఎక్కువగా వస్తాయి. వినియోగదారులను ఇబ్బంది పెట్టే అనధికార ప్రచార మెసేజ్‌లు, కాల్స్ ఒక్కోసారి ఫ్రాడ్, స్కామ్‌లకు కారణమవుతున్నాయని టెలికం సంస్థల దృష్టికి ట్రాయ్ అధికారులు తీసుకొచ్చారు. ఫ్రాడ్ మెసేజ్‌లను కనిపెట్టే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). మెషిన్ లెర్నింగ్ ఆధారిత వ్యవస్థల టూల్స్‌ను ట్రాయ్ అధికారుల ముందు వొడాఫోన్ ఐడియా ప్రతినిధులు ప్రతిపాదించారు. దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయడానికి వొడాఫోన్ ఐడియాకు ట్రాయ్ అనుమతి ఇచ్చింది. ప్రయోగాత్మకంగా అమలులో వచ్చే రిజల్ట్స్ ఆధారంగా తగు మార్గదర్శకాలు తీసుకొస్తామని ట్రాయ్ వివరించింది. అనధికారిక కాల్స్, మెసేజ్‌ల నియంత్రణకు టెలికం సంస్థలు ముమ్మర చర్యలు చేపట్టినా.. ఇంకా చేయాల్సింది చాలా ఉన్నదని ట్రాయ్ తెలిపింది. అనధికారిక క్యాంపెయిన్ మెసేజ్‌ల నియంత్రణకు వినియోగిస్తున్న బ్లాక్ చైన్ లింక్డ్ ..డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ (డీఎల్టీ).. వచ్చే మే ఒకటో తేదీ నుంచి కాల్స్‌కు కూడా వర్తింప చేస్తామని పేర్కొంది. డీఎల్టీ ప్లాట్‌ఫామ్‌పై రికార్డైన అన్ని హెడ్డర్లు, మెసేజ్‌ల టెంప్లేట్లు, వాటి వివరాలు మరోసారి ధృవీకరించుకోవాలని సూచించింది. సర్టిఫై చేయని హెడ్డర్లు, టెంప్లేట్లు 30 నుంచి 60 రోజుల్లోపు నిలిపేయాలని ఆదేశించింది. డీఎల్టీ ప్లాట్‌ఫామ్‌పై రికార్డు గానీ టెలి మార్కెటర్లు, మెసేజ్‌లు పంపకుండా నిషేధించాలని టెలికం సంస్థలకు ట్రాయ్ స్పష్టం చేసింది.

న్యూ అప్‌డేట్

AADHAAR

### ఆధార్‌ను ఆన్‌లైన్‌లో అప్‌గ్రేడ్ చేసుకోండిలా?

ముందుగా myaadhaar.uidai.gov.in పోర్టల్ తెరిచి ఫోన్‌నెంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో లాగిన్ అవ్వాలి. ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను నిక్షిప్తం చేసేందుకు డాక్యుమెంట్ అప్డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఇందులో పేరు, ఇతర వివరాలను రుజువు చేస్తూ తగిన ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేయాలి. అనంతరం అడ్రస్(చిరునామా)ను నిరూపించేలా మరో పత్రాన్ని అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయాలి. వెంటనే ఆధార్ అప్‌డేట్ పూర్తయినట్లు ఫోనునెంబర్‌కు సందేశం వస్తుంది. ఆధార్ అప్‌డేట్ కోసం మీసేవ కేంద్రాల్లో రుసుము వసూలుపై నిబంధనలు జారీ చేశారు. బయోమెట్రిక్ అప్డేట్‌కు రూ.100, డెమోగ్రాఫిక్ అప్డేట్‌కు రూ.50, ఆధార్ డౌన్‌లోడ్, కలర్ ప్రింట్‌కు రూ.30 చెల్లించాలి. ఏమైనా సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ 1947ను సంప్రదించవచ్చు.

సమాచారం

# 'ఆధార్'కు పదేళ్లు దాటిందా? అయితే అప్‌గ్రేడ్ చేయాల్సిందే..




ఆధార్‌కార్డును (నవీకరణ) అప్‌డేట్ చేసుకునే గడువును ప్రభుత్వం జూన్ 14 వరకు పొడిగించింది. పదేండ్ల కిందట ఆధార్‌కార్డు పొందిన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశిష్ట గుర్తింపు ఉపాధికార సంస్థ (యూఐడీఏఐ) సూచిస్తోంది. 2009లో ఆధార్ నమోదు ప్రారంభవమగా గ్రామాలు, పట్టణాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసి వేలిముద్రలు, కనుపాపలు, ఫొటోలతో ప్రతిఒక్కరికీ కార్డులను జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఆధార్ ప్రభుత్వ, ప్రైవేట్ వ్యవహారాల్లోనూ ప్రామాణికంగా మారింది. సిమ్‌కార్డు, వాహనాల కొనుగోలుకు, బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, స్థిరాస్తుల కొనుగోళ్లు, అమ్మకాల్లోనూ ఆధార్ ప్రామాణింగా మారింది. విద్యార్థులకు ఉపకారవేతనాలకు, రైతులు, దళితులు, గిరిజనులు, బీసీలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలకూ ఆధార్ అనుసంధానం తప్పనిసరైంది. చాలా ఏండ్లుగా ఆధార్‌లో కొన్ని మార్పులకు యూపీడీఐఏ అవకాశం కల్పించలేదు. అందులో ప్రధానంగా 2010-18వరకు ఆధార్ నమోదు చేసుకున్న కార్డుదారుల బంధుత్వాల్లో మార్పులు చేసుకోవాల్సి ఉంది.

తండ్రి(సన్నాఫ్), భర్త(వైఫ్ ఆఫ్) వంటి వాటిని ఇప్పుడు మార్చుకోవచ్చు. ప్రస్తుతం దీనికి ఆయాస్థానాల్లో కేరాఫ్‌గా కొనసాగిస్తున్నారు. ఆధార్ నవీకరణలో బంధుత్వాల మార్పుతోపాటు ఫోన్ నెంబర్లు, పుట్టినతేదీ, ఫొటో, చిరునామా వంటివి అప్‌డేట్ ద్వారా చేసుకోవచ్చు. 2014కు ముందు నుంచి కార్డుపొందిన ప్రతిఒక్కరూ ఆధార్‌ను నవీకరించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రజలు తమ పదోతరగతి, పాన్, ఓటర్ కార్డు, పాస్‌పోర్టుల్లో ఏదో ఒకటి జతపర్చాలి. ఇందులో చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతిముద్రలతో ఆధార్‌కార్డు జారీ చేస్తారు. వారికి ఐదేండ్లు పూర్తయ్యాక వారి వేలిముద్రలు, ఫొటోలను అప్‌డేట్ చేసుకోవాలి. దీనిపై చాలా మందికి అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల జనన ధ్రువీకరణ పత్రంలోనూ అప్‌డేట్ చేయించుకోవాలి. ఈక్రమంలో 70ఏండ్లు దాటిన వారికి అప్‌డేట్ నుంచి మినహాయింపు కల్పించారు. ఈనెల 30తో ఆధార్ నవీకరణకు గడువు ముగియగా 40శాతం మంది మాత్రమే అప్‌డేట్ చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో జూన్ 14వ తేదీ వరకు గడువును పొడిగించారు. ఎలాంటి రుసుము చెల్లించకుండా ఆన్‌లైన్‌లో ఆధార్‌కార్డును స్వతహాగా అప్‌డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్‌పై అవగాహన ఉన్న వారు మై ఆధార్ పోర్టల్, ఎం-ఆధార్ యాప్ ద్వారా మూడు నెలలు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. అలాగే మండలాల్లోని శాశ్వత ఆధార్ కేంద్రాల్లోనూ అప్డేట్ చేసుకోవచ్చు. ఉమ్మడి పాలమూరులోని ఐదుజిల్లాల్లో 2011జనాభా ప్రకారం దాదాపు 35లక్షల జనాభా ఉండగా 40శాతం మంది అప్‌డేట్ చేసుకున్నట్లు అధికారుల అంచనా.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



ముప్పైల ప్రారంభంలో అండాలను దాచిపెట్టుకోవడం తనకు స్వేచ్ఛా భావనను కలిగించిందని ప్రియాంకాచోప్రా చెప్పింది. ఆ స్వేచ్ఛా భావనతోనే కెరీర్‌లో సాధించాలనుకున్న లక్ష్యాల దిశగా కొనసాగగలిగానని తెలిపింది.



**55**

హేమమాలిని సినిమా వయసు.. యాభై అయిదు. ఆ సందర్భంగా అభిమానులు. ఆత్మీయులు ప్రశంసలతో కురిపిస్తున్నారు.



## విజయ్ దేవరకొండతో మజిలీ బ్యూటీ దివ్యాంశ

తొలి చిత్రంతోనే నటిగా మంచి పేరు తెచ్చుకుంది ఢిల్లీ భామ దివ్యాంశ కౌషిక్. 'మజిలీ' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆఫర్స్ వచ్చినా అదృష్టం కలిసి రాలేదు. రవితేజ సరసన నటించిన 'రామారావు ఆన్‌డ్యూటీ', సందీప్ కిషన్ జోడీగా కనిపించిన 'మైఖేల్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాలు సాధించలేదు. దీంతో ఈ నాయిక కెరీర్ ఢీలా పడింది. అయితే ఆమెకు మరో మంచి ప్రయత్నంగా 'ఖుషి' సినిమా దక్కినట్లు తెలుస్తున్నది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో దివ్యాంశ నటిస్తున్నట్లు సమాచారం. నాయిక సమంతకు సోదరి పాత్రలో ఆమె కనిపించనుందట. కథలో దివ్యాంశ క్యారెక్టర్ కీలకంగా ఉండనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంటీ సినిమా. సెప్టెంబర్ 1న విడుదల చేస్తున్నట్లు ఇటీవల చిత్రబృందం ప్రకటించారు.



## విజువల్ వండర్‌గా 'శాకుంతలం'

సమంత ప్రధాన పాత్రలో నటించిన పౌరాణిక నేపథ్య సినిమా 'శాకుంతలం'. ఈ చిత్రాన్నిదర్శకుడు గుణశేఖర్ రూపొందించారు. త్రీడీ ఫార్మేట్‌లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏప్రిల్ 14న విడుదల కానుంది. తాజాగా హైదరాబాద్‌లో ఈ సినిమా త్రీడీ ట్రైలర్‌ను విడుదల చేశారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ 'తెలుగు సినిమా ప్రపంచఖ్యాతిని పొందుతున్నది. ఇలాంటి సమయంలో శాకుంతలం వంటి సినిమా రావడం సంతోషకరం. దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ 'శకుంతల పాత్రకు ప్రాణం పెట్టి ప్రాణప్రతిష్ట చేశారు సమంత. ఈ పాత్ర కోసమే ఆమె పుట్టారా అనిపిస్తుంది.' అన్నారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మార్చి 31 నుంచి మొదలు కాబోతుంది.



## కోపా మ్యూజియంలో మెస్సి విగ్రహం

అర్జెంటీనాకు చరిత్రాత్మక ప్రపంచకప్ అందించిన దిగ్గజ ఆటగాడు లియోనల్ మెస్సికి గౌరవ సత్కారాల పరంపర ఇంకా కొనసాగుతోంది. లోకెలోని దక్షిణ అమెరికా ఫుట్‌బాల్ సమాఖ్య ప్రధాన కార్యాలయంలో మెస్సి బృందాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా మెస్సి నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. దీన్ని అక్కడే ఉన్న కోపా మ్యూజియంలో ఫుట్‌బాల్ ఆల్‌టైమ్ దిగ్గజాలు పీలే, మారడోనా సరసన ఉంచనున్నారు. ఫిఫా ప్రపంచకప్ ఫైనల్లో ఫ్రాన్స్‌పై నెగ్గి సుదీర్ఘ విరామం తర్వాత అర్జెంటీనా ప్రపంచకప్ గెలిచిన సంగతి తెలిసిందే.

**నేటి మ్యాచ్‌లు**

న్యూజిలాండ్ x శ్రీలంక
(సా.6.30 నుంచి)

# ముంబైకి పూర్వవైభవం వస్తుందా.. ఆరో కప్పుపై గురి




ఐపీఎల్లో అత్యధికంగా ఐదుసార్లు టైటిల్ నెగ్గి అత్యంత విజయవంతమైన జట్టుగా కొనసాగుతున్న ముంబై ఇండియన్స్ నిరుడు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగింట మాత్రమే నెగ్గి ఆఖరి స్థానానికి పరిమితమైంది. అయితే ఈసారి ఫుల్ జోష్‌లో ఉన్న ముంబై పూర్వవైభవం గుర్తుతేవాలని చూస్తుంది. గాయం కారణంగా జస్ప్రీత్ బుమ్రా సీజన్‌కు దూరం కాగా.. ఇంగ్లండ్ పేసర్ జొఫ్రా ఆర్చర్ ప్రధాన పేసర్ బాధ్యతలు మోయనున్నాడు.

బలాలు : పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ ముంబైకి కొండంత అండ. ఇటీవల ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో హ్యాట్రిక్ సున్నాలు చుట్టిన సూర్య తిరిగి ఫామ్‌లోకి రావాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆశిస్తున్నది. రోహిత్, ఇషాన్, డేవిడ్, తిలక్‌వర్మ, బ్రెవిస్, స్టబ్స్, గ్రీన్, సూర్యకుమార్‌తో ముంబై లైనప్ పటిష్టంగా ఉంది.

బలహీనతలు : బుమ్రా లేకపోవడం ముంబైకి కచ్చితంగా ఎదురుదెబ్బే. తన భిన్నమైన బౌలింగ్ శైలితో పాటు యార్కర్లతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టగల బుమ్రా స్థానాన్ని ఆర్చర్ భర్తీచేస్తాడా చూడాలి. పేస్ విభా గం ఫర్వాలేదనిపిస్తున్నా.. స్పిన్‌లో ముంబైకి పెద్దగా ప్రత్యామ్నాయాలు లేవు.

చైతన్యరథం

# భద్రాచలంలో ఘనంగా రాములోరి కళ్యాణం







భద్రాచలంలో శ్రీసీతారాములవారి కళ్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. కనులవిందుగా రామచంద్రస్వామివారి కల్యాణ క్రతువు జరిగింది. వేదమంత్రోచ్ఛరణల నడుమ వధూవరులైన సీతారాములను ఊరేగింపుగా మిథిలా ప్రాంగణానికి పండితులు తీసుకొచ్చారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. జగదభిరాముని కల్యాణాన్ని కనులారా వీక్షించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి కల్యాణ వేడుకకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు న్యాయమూర్తి నవీన్ రావు, చినజీయర్ స్వామి తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు కల్యాణ ఘటం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన సభలో పార్టీ అధినేత ట నారా చంద్రబాబు నాయుడు ను భారీ గజమాలతో సత్కరించిన తెలంగాణ టీ ఎన్ ఎస్ ఎఫ్ నాయకుడు రామోజు శివ కుమార్



## నాయి బ్రాహ్మణులకు రావుల చేయూత

వనపర్తి నియోజకవర్గం నాయి బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణులకు ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని రావుల ఆర్థిక సహాయం చేయడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ రామాలయ దేవాలయంలో రావుల పంపిన రూ.10 వేలను రాంనగర్ కాలనీ టిడిపి నాయకుడు ఆవుల శ్రీనివాసులు చేతుల మీదుగా నాయి బ్రాహ్మణులకు అందించారు. భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడానికి రావుల ఆర్థిక సహాయం అందించడంతో నాయి బ్రాహ్మణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రావుల నేరుగా ఫోన్ చేసి నాయి బ్రాహ్మణులతో మాట్లాడి వారికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఏర్పుల రవి యాదవ్ ,ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి గౌస్, ఉమ్మడి జిల్లా టిడిపి కార్యదర్శి నందిమల్ల రమేష్ , నాగర్ కర్నూల్ పార్లమెంటు సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిర్,టిడిపి సీనియర్ నాయకులు కాగితాల లచ్చన్న , మహమ్మద్ ఖాథర్, ఆటో టి.యన్ .టి.యు.సి. ఆటో యునియన్ కార్మిక నాయకుడు కొత్త గోల్ల శంకర్ యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ టిడిపి కార్యకర్తగా ఎండి గౌస్

- చంద్రబాబు, బాలకృష్ణ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ.
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉత్తమ కార్యకర్తగా గుర్తింపు.
- టిడిపి 41 వసంతాల సందర్భంగా గౌస్ కు తక్కిన గౌరవం.



తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా ఎండి గౌస్ ను ఎంపిక చేసి టిడిపి పార్టీ ఘనంగా సన్మానించింది. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎండి గౌస్ ను ఉత్తమ కార్యకర్తగా గుర్తించిన రాష్ట్ర పార్టీ హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఎండి గౌస్ ను ఘనంగా సన్మానించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎండి గౌస్ ను శాలువాతో సన్మానించి, మెమోటో అందజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, సీనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుడిగా ఎండి గౌస్ పార్టీకి ఎనలేని కృషి చేశాడని, ఇటీవల నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సభ్యత్వాలను చురుకుగా చేయించినందుకు గాను గౌస్ కు ఈ అరుదైన గౌరవం దక్కిందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు బోలమోని రాములు సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఈ గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందని, అందుకు కారణమైన నారా చంద్రబాబు నాయుడు, నందమూరి బాలకృష్ణ, రావుల చంద్రశేఖర్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు జి.రాములు, జిల్లా టిడిపి నాయకులకు ఎండి గౌస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.